ప్రజాశక్తి

గురువారం 26 డిసెంబర్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ముసురు పట్టింది...

● ఈదురు గాలులు ● చలి తీవ్రతతో వణికిన జనం ● పంటలపై మిశ్రమ ప్రభావం

ప్రజాశక్తి - కంచికచర్ల, వత్సవాయి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో బుధవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలో చిరు జల్లులు పడ్డాయి. ఉదయం నుండి వాతావరణం మబ్బుగా ఉండి జల్లులు పడ్డాయి. చల్లటి గాలి వీసింది. దీంతో పగటిపూటే చలికి జనం వణికిపోయారు. చల్లటి వాతావరణానికి జనం వణికి బయటకు రావటానికి ఇబ్బంది పడ్డారు. సాయంత్రం నుండి ఎడతెరపిలేకుండా జల్లులు కురుస్తూనే ఉన్నాయి. ముసురు పట్టి వాతావరణం చల్లగా ఉంది. ఇదిలా ఉండగా తుపాను ప్రభావంతో కురిసిన జల్లులకు కంచికచర్ల ప్రాంతంలో సాగుచేసిన పుల్లశనగ, మొక్కజొన్న, మిర్చి పంటకు ఉపయోగకరంగా ఉంటుందని రైతులు అంటున్నారు. ఇప్పటికే పుల్ల శనగ పంట బెట్టకు రావటం వల్ల రైతులు వేలాది రుపాయలు ఖర్చుచేసి ట్యాంకర్లు, స్పింకర్ల సహాయంతో పొలాలలకు తడులు పెడుతున్నారు. చిరు జల్లులవల్ల ఈ పంటలకు జీవం పోసినట్లయిందని రైతులు అంటున్నారు. ఇదిలా ఉండగా, పూత దశలో ఉన్న కంది పంటకు మంగు వాతావలణం వల్ల నష్టం జరిగే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మబ్బులు పట్టి మంగు వాతావరణానికి పూత పిందె దశలో ఉన్న కందికి పురుగు ఆశించే అవకాశం

ఉందని, అలాగే ఈదూరు గాలులతో జల్లులు కురిస్తే పూత పిందె రాలిపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అలాగే పొలాల్లో పగిలి విరుపుకు వచ్చిన పత్తి తడిసి చేతికి రాదేమోనని రైతులు అంటున్నారు. ప్రస్తుతం కంచికచర్ల ప్రాంతంలో పత్తి విరుపులు ముమ్మరంగా సాగుతున్నాయి. వత్సవాయి మండలంలో రైతులు మిర్చి, వరి, పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి కోతల కోసి పొలాల్లో వడ్లు ఆరబోయటంతో అవి తడిసి మొలకెత్తుతాయని కలవర పడుతున్నారు. ధాన్యం తడిసి రంగు మారటమే కాకుండా గింజలు రాలిపోతాయని అంటున్నారు. మిర్చి కూడా కోసిన రైతులు కల్లాల్లో ఆరబోయడంతో మిరపకాయలు తడిసి నలుపు వచ్చే అవకాశం ఉందని భయపడుతున్నారు. పొలాల్లో నీరు నిలబడి మిరప పంటకు ఏరుకుళ్లుడు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.

రిజిస్ట్రేషన్లు మరింత భారం...

- నూతన సంవత్సరంలో ప్రభుత్వ కానుక
- జనవరి ఒకటి నుంచి పెరిగిన విలువ ఆధారంగా రిజిస్ట్రేషన్, స్టాంప్ ఫీజులు వసూలు
- 10 నుంచి 20 శాతం వరకు భూముల విలువ పెంపుకు రంగం సిద్ధం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

భూముల విలువ పెంపునకు ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో కృష్ణాజిల్లాలో అత్యల్పంగా 10 శాతం నుంచి అత్యధికంగా 20 శాతం వరకు భూముల విలువ పెరగనుంది. 2023లో స్పెషల్ డివిజన్ అయిన భూముల విలువ మాత్రం 10 శాతంలోపు పెరగనుంది. వచ్చే ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి పెరిగిన భూముల విలువను పరిగణలోకి తీసుకుంటారు. దీని ఆధారంగానే రిజిస్ట్రేషన్ ఫీజులు, స్టాంప్ డ్యూటీలు చెల్లించాల్సి ఉంటుంది. ఆ మేరకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు ప్రజలకు భారం కానున్నాయి. కృష్ణాజిల్లాలోని పలు ప్రాంతాల్లో మార్కెట్ విలువకన్నా రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భూముల విలువ అధికంగా ఉందని ఆయా ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు. ఈ పరిస్థితుల్లో భూముల విలువ పెంపునకు పూనుకోవడం పలువురిని ఆందోళనకు గురిచేస్తోంది.

జాయింట్ కలెక్టర్, ముడా వైస్ చైర్మన్, సిఆర్‌డిఎ కమిషనర్‌తో కూడిన ప్రత్యేక కమిటీ సూచనలకు అనుగుణంగా జిల్లాలోని 13 స్టాంప్స్ అండ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో భూముల విలువ మదింపు పూర్తయింది. జాతీయ రహదారులు, రహదారులు, భవనాల శాఖకు చెందిన రాష్ట్రీయ రహదారులు, పట్టణ ప్రాంతాలు, నూతనంగా రియల్ వ్యాపారం అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ప్రస్తుత మార్కెట్ విలువలను పరిశీలించి భూముల విలువ 20 శాతం పెంచడానికి నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాల్లో 10 శాతం ఛార్జీలు పెరగనున్నాయి. పట్టణాలు, రహదారులు చుట్టుపక్కల అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో రూ.10 లక్షల భూమి విలువ రూ.12 లక్షలకు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.11 లక్షలకు పెరుగుతుంది. ఈ భూమి విలువ ఆధారంగానే క్రయ విక్రయ లావాదేవీలకు స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఫీజుగా 7.5 శాతం, గిఫ్టుకు 2 శాతం, మార్టిగేజ్‌కు 0.5 శాతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. క్రయవిక్రయ లావాదేవీలకు పట్టణ జాతీయ రహదారుల పక్కన ఇప్పటి వరకు 75 వేలు చెల్లిస్తున్న ఫీజులు కాస్తా రూ.90 వేలకు పెరుగుతాయి. 10 శాతం పెరిగిన గ్రామీణ ప్రాంతాల్లో రూ.82,500 వేలు చెల్లించాల్సి ఉంటుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ద్వారా రూ.390 కోట్లకుపైగా ఆదాయం సమకూరుతుందని అంచనా. భూముల విలువ పెంపుతో ఆదాయం మరో రూ.100 కోట్ల వరకు పెరుగుతుందని తెలుస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్ వరకు మొదటి అర్ధ సంవత్సరంలో

జిల్లాలో 190 కోట్లా 8 వేల 800 రూపాయాల మేర ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది.

రిజిస్ట్రేషన్ల భారం

వాస్తవ భూముల ధరకన్నా రిజిస్ట్రేషన్‌శాఖ వద్ద భూముల విలువలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నాయనే ఆరోపణలున్నాయి. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం వేమండ, పెదపారుపూడి మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారు తమకు రిజిస్ట్రేషన్లు భారంగా మారాయని, అందువల్ల భూముల విలువ తగ్గించాలని గతంలో ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందించారు. కుటుంబ సభ్యులు పార్టేషన్ డీడ్ చేసుకోవడం కూడా భారంగా మారిందని ఈ సందర్బంగా వారు పేర్కొన్నారు. తాజా పెంపుతో ఆయా ప్రాంతాల్లో భూముల రిజిస్ట్రేషన్లు మరింత భారంగా మారే అవకాశం ఉంది.

ముగిసిన భవానీ దీక్షా విరమణలు

గిరి ప్రదక్షిణకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భవానీలు

చివరి రోజున భారీగా తరలివచ్చిన భవానీలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న భవానీ దీక్షా విరమణలు బుధవారం మహా పూర్ణాహుతితో ముగిశాయి. దీక్షల విరమణ చివరి రోజున ఉదయం 10.30 గంటలకు ఆలయ అర్చకులు పూర్ణాహుతి నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ జరిగిన కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావు, ఉప కార్యనిర్వహణాధికారి ఎం.రత్నరాజు, ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ పాల్గొన్నారు. అర్చకులు పట్టుచీర, గంధం ముక్కలు, నెయ్యి, పూలు, పండ్లు హోమగుండంకు సమర్పించారు. అనంతరం 'ఆశీర్వచనం' దీవెనలు ఇచ్చారు. చివరి రోజున కూడా అన్ని క్యూ లైన్ల ద్వారా భవానీలు, యాత్రికులు ఉచితంగానే దుర్గమ్మను దర్శించుకున్నారు. పెద్దఎత్తున భవానీలు తరలివచ్చారు. క్యూలో ప్రవేశించిన వారికి దర్శనం పూర్తయ్యేసరికి 2 నుంచి 3 గంటల సమయం పట్టింది.



పూర్ణాహుతి కార్యక్రమంలో ఇఇ రామారావు, అర్చకులు

మచిలీపట్నం, విజయవాడల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ తదితరులు

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా), విజయవాడ : ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలో క్రైస్తవులు బుధవారం క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. పలుచోట్ల అన్నదానం చేశారు. క్రీస్తు ప్రభోదించిన దయ, క్షమ, ప్రేమ గుణాలు అనుసరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మచిలీపట్నంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. సెయింట్ ఆండ్రూస్ కేథడ్రల్ చర్చ్, నోబెల్ చర్చి హైనీ చర్చ్, చింత గుండుపాలెం థామస్ అబ్రహం చర్చ్, చిలకలపూడిలోని హోసన్నా చర్చి, 19వ వార్డు, మూడో వార్డుల్లోని చర్చిల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, గుప్తా సెంటర్లలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ప్రపంచానికి శాంతిని భోదించిన మహనీయుడు ఏసు క్రీస్తుఅని కొనియాడారు. కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేదలను ఆదుకోవాలనే స్ఫూర్తితో అందుకూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకల్లో తాను పాల్గొనడం సంతోషంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అలాగే విజయవాడ గవర్నర్‌పేటలోని సెయింట్ పాల్స్ బాసిలికా సిఎస్‌ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు చూపిన మార్గం శాంతియుత సమాజ స్థాపనకు దోహదపడుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ (మిగతా 2లో)

భవానీ దీక్ష వస్త్రాలను తొలగించండి

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : భవానీ దీక్షల విరమణ ఆఖరి రోజు బుధవారం యాత్రికుల రద్దీ ఎక్కువగా ఉన్నందున విఎంసి సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ వారు చేస్తున్న పనులను వేగవంతం చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. మంగళవారం రాత్రి ఒంటి గంటకు భవానీ దీక్ష విరమణ ఏర్పాట్లను కష్ణవేణి ఘాట్, సీతమ్మ పాదాలు, హోల్డింగ్ ఏరియా, వినాయకుని గుడి, కెనాల్ రోడ్, దుర్గా ఘాట్, మోడల్ గెస్ట్ హౌస్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దీక్ష విరమణకు వచ్చినవారందరూ ఎక్కువ శాతంతో ఉండటంతో రాత్రి వేళలో విఎంసి సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ చేస్తున్న పనిని వేగవంతంగా చేసి భక్తులందరికీ ఎటువంటి లోపం లేకుండా చేసుకోవాలని అన్నారు. దీక్ష విరమణలో భక్తులు తీసే దుస్తులను ఎప్పటికప్పుడు కన్వేయర్ బెల్ట్ ద్వారా తీసివేయాలని, అవసరమైతే కన్వర్ బెల్ట్ ద్వారా తీసిన దుస్తులను వేసే ట్రక్కులను పెంచమని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా, భక్తుల రద్దీగా ఉండటం వల్ల త్రాగునీటిని స్టాక్ పాయింట్ నుండి వాటర్ పాయింట్ వరకు రవాణా చేసేటప్పుడు ఇంకొంచెం సమయం పడుతుందని, అందువల్ల ముందుగానే అప్రమత్తంగా ఉంటూ ఆ రవాణా

సమయం ఎంత పడుతుందో దానికి అనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేసుకుని త్రాగునీటి ప్యాకెట్లను, బాటిల్లను ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. దుర్గా ఘాట్ వద్ద గల మోడల్ గెస్ట్ హౌస్ లో ఉన్న కంట్రోల్ రూమ్ లో ఉండే సీసీ కెమెరాలు,. డ్రోన్ కెమెరా ద్వారా జరుగుతున్న పనిని, అధికారులను, సిబ్బందిని పరిరక్షించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

కంచికచర్లలోని శ్రీ వెంకటేశ్వర క్లాత్ ఎంపోరియం, రోశయ్య బట్టల దుకాణం ఆధ్వర్యాన ఉచిత కంటి వైద్య శిబిరంలో సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - కంచికచర్ల

కంచికచర్లలోని శ్రీ వెంకటేశ్వర క్లాత్ ఎంపోరియం, రోశయ్య బట్టల దుకాణం 58వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నందిగామ ఐకాన్ కేర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన కెవీఆర్ షాపింఖ్ కాంప్లెక్స్‌లో గల శ్రీ వెంకటేశ్వర క్లాత్ ఎంపోరియం (రోశయ్య బట్టల దుకాణం) వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆ దుకాణం యజమాని మండల సుధాకర్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 150 మందికిపైగా వివిధ రకాల కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఐకాన్ కేర్ కంటి ఆసుపత్రి వైద్యులు పలువురికి కంటి పరీక్షలు అవసరమని నిర్ధారించారు. నిర్వాహకులు మండల సుధాకర్ ఆధ్వర్యంలో గత దశాబ్దకాలంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, కంటి రోగులకు ఎందరికో వైద్య సేవలు అందిస్తున్నారు.

నిరంతరాయంగా మంచినీటి సరఫరానే లక్ష్యం

పశ్చిమ ఎంఎల్ఎ సుజనా చౌదరి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలో నివసిస్తున్న ప్రజలందరికీ నిరంతరాయంగా త్రాగునీటి సౌకర్యం కల్పించాలనేదే తమ లక్ష్యమని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సత్యనారాయణ (సుజనా)చౌదరి అన్నారు. బుధవారం మధ్యాహ్నం 40వ డివిజన్లోని లారీ స్టాండ్ వద్ద 330 లక్షలతో 15వ ఆర్థిక సంఘం నిధులతో నూతనంగా నిర్మించిన 1500 కిలో లీటర్ల సామర్థ్యం గల రిజర్వాయర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు తాగునీటి సరఫరాల సమస్యలను దూరం చేసేందుకే రెండవ రిజర్వాయర్ను పశ్చిమ లో నిర్మించారని, 39, 40, 42 వ డివిజన్ల ప్రజలకు త్రాగునీటి సౌకర్యం ఈ రిజర్వాయర్ ద్వారా వస్తుందని, దాదాపు 20,000 ప్రజలకు త్రాగునీరు అందుతుందని అన్నారు. ఇప్పటివరకు కేవలం ఒక్క రిజర్వాయర్ ఉండటం వలన పశ్చిమ లోని ప్రజలకు వివిధ

సమయాల్లో త్రాగునీటి సరఫరా జరిగేదని కానీ ఇప్పుడు రెండవ రిజర్వాయర్ నిర్మించడం వలన పశ్చిమ నియోజకవర్గం ప్రజలు అందరికీ ఒకే సమయంలో త్రాగునీటి సరఫరా జరుగుతుందని అన్నారు. కార్పొరేటర్లు ఆంజనేయ రెడ్డి, గుడివాడ నరేంద్ర, ఇర్ఫాన్, మరుపిళ్ళ రాజేష్, అర్షద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరుణాకర్ బాబు, ఎఇ రామకృష్ణ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. మనిషికీ, మనిషికీ మధ్య అంతరం పెరిగిపోతున్న ఈ తరుణంలో క్రీస్తు బోధించిన ప్రేమ, సహనం, ఓర్పుతో ముందుకు సాగితే సమాజం శాంతియుతంగా ఉంటుందన్నారు. ప్రజలంతా అన్నదమ్ముల వలె కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కర్నాటక రాష్ట్ర ఐఎఎస్ అధికారి, ఆ రాష్ట్ర మౌలిక సదుపాయాల అభివద్ధి శాఖ (కర్ణాటక) అదనపు కార్యదర్శి కొర్లపాటి హెప్సీబా రాణి, సిఎస్ఐ కష్ణా-గోదావరి డయాసిస్ బిషప్ టి.జార్జ్ కార్నెలియస్, చర్చి పాస్టర్లు టి.డానియల్ దిలీప్, రెవరెండ్ జి.వాగ్దాన బాబు, కె.రోనాల్డ్, చర్చి కార్యదర్శి ఎం.ఏలియా, కోశాధికారి పి.అగస్టీన్ తదితరులతోపాటు వేలాది మంది క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు మృతి

ప్రజాశక్తి - గుడివాడ : కష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు మండలం అంగళూరు గ్రామంలో ఓ యువకుడు క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో మరణించాడు. క్రికెట్ ఆడుతుండగా, గుండెపోటు రావడంతో కొమ్మలపాటి సాయి (26) మరణించాడు. అంగళూరు గ్రామం నుండి కౌతారం గ్రామానికి క్రికెట్ ఆడేందుకు వెళ్లిన సాయి అనే యువకుడు బౌలింగ్ వేస్తూ హఠాత్తుగా కింద పడిపోయాడు. దీంతో ఆ యువకుడిని హుటాహుటిన గుడివాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి సాయి అప్పటికే మరణించినట్లు తెలిపారు. అప్పటివరకు ఎంతో హుషారుగా క్రికెట్ ఆడిన సాయి మరణంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు, తోటి క్రీడాకారులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు.



సీడాప్, బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యాన

మహిళల స్వయం ఉపాధికి ప్రణాళిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్రంలోని గ్రామీణ మహిళలు ఆర్థిక స్వావలంబన, స్వయం సమద్ధిని సాధించేలా సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్), బీసీ సంక్షేమ శాఖ సంయుక్తంగా జనవరి నుంచి సరికొత్త నైపుణ్య శిక్షణా కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాయి. గ్రామీణ మహిళలు గార్మెంట్ రంగంలో తమ నైపుణ్యాలను అభివద్ధి చేసుకోవడమే కాకుండా, చిన్న పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేలా రూపకల్పన చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం అమలుపై మంగళవారం సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితతో సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి చర్చించారు. జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా 10వేల మంది గ్రామీణ మహిళలను ఈ పథకంలో భాగస్వాములుగా ఎంపిక చేస్తారు. వారందరికీ 45 రోజులపాటు గార్మెంట్ రంగంలో మెళకువలు నేర్చుకునేలా ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి మహిళకు సీడాప్, బీసీ సంక్షేమ శాఖ సహకారంతో నాణ్యమైన జుకీ మెషిన్లు అందజేస్తారు. సెంచూరియన్ యూనివర్సిటీ సహకారంతో పరిశ్రమలతో మహిళల భాగస్వామ్యం కల్పిస్తారు. పీస్ వర్క్ ఆధారంగా మహిళలకు నిరంతర ఉపాధి అవకాశాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారు. పరిశ్రమల నుంచి ఆర్డర్లు అందిన తర్వాత, మహిళలకు పీసువర్క్ ఆధారంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పరిశ్రమల సహకారంతో, మహిళలు గార్మెంట్ రంగంలో స్వయం సమద్ధి సాధించేందుకు కావాల్సిన అన్ని వనరులు ఈ పథకం ద్వారా అందించబడతాయి. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, బీసీ సంక్షేమశాఖ డైరెక్టర్ మల్లికార్జున, సీడాప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. శ్యామ్ ప్రసాద్, సీడాప్ స్టేట్ మిషన్ మేనేజర్ విజయ్ కుమార్, సెంచూరియన్ యూనివర్సిటీ నుంచి జేఎం రావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

AS.No : 8/2021

మద్దినేని గోపాలకృష్ణమూర్తి .....అప్పీలెంట్

Vs

మద్దినేని వీరయ్య (died) & ఇతరులు

.... రెస్పాండెంట్స్

ప్రకటన

To:

R5) రావి సీతమ్మ W/o పూర్ణచంద్రరావు, లబ్బీపేట, నియర్ ఓల్డ్ కోకిల బార్ & రెస్టారెంట్, ప్రస్తుతం హోటల్ కాంధారి, విజయవాడ-10, కృష్ణా జిల్లా.

పై అప్పీలు దావాలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్య పూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై నంబరు అప్పీలు దావాలో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ అప్పీలు దావా ను తేది. 31-12-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగాగాని వకీలు ద్వారాగాని హాజరయి పై అప్పీలు దావాలో మీఆక్షేపణలను తెలియ జేయ వలెను, లేని ఏడల పై అప్పీలు దావా ను మీ పరోక్ష మందు తీర్మానించచదరని తెలియజేయడ మయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్ బాబు.
వాది తరుపు న్యాయవాదులు,
అద్దంకి.

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

రింగు రోడ్డు శాఖ
మెరిస్ స్టెల్లా కాలేజి దగ్గర, K.P నగర్, విజయవాడ -08
ఫోన్ నెం. 0866-2473187, 2477326
Email- ubin0801348@unionbankofindia.bank

ఇ. వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆస్థుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం.

ఇందుమూలముగా సాధారణ ప్రజానికానికి తెలియచేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రింగు రోడ్డు శాఖ కు తనఖా పెట్టినారు, ఈ క్రింది ఉదహరించిన ఆస్తిని ఆధికృత అధికారి అయిన దిగువ సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు స్వాధీనం చేసుకున్నారు, మీరు బ్యాంకుకు **ది. 21-03-2024** తేది నాటికి బకాయి పడిన సొమ్ము **రూ. 25,57,198.59పై** (అక్షరాల ఇరవై ఐదు లక్షల యాభై ఏడు వేల నూట తొంభై ఎనిమిది మరియు యాభై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు వడ్డీ, ఇతర ఖర్చులు తిరిగి చెల్లించనందున **ది.29-01-2025** తేది న అధికృత అధికారి అయిన దిగువ సంతకందారు ఇ-వేలం ద్వారా ఆస్తులను అమ్ముటకు నిర్ణయించడమైనది."ఎక్కడ ఏది ఉన్నదో అది" "ఎలా ఉన్నదో అలా " "అక్కడ ఏది ఉంటే అది" అనే ప్రాతిపదికన అమ్మబడును.

ఋణగ్రహీత(లు) మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా: **1) శ్రీ షేక్ గౌస్ బాషా, తండ్రి: శ్రీ షేక్ దస్తగిరి బాషా, 2) శ్రీమతి షేక్ సనా సుల్తానా, భర్త: షేక్ దస్తగిరి బాషా,** 2వ క్రాస్, పటేల్ లేఅవుట్, చీమసంద్ర గ్రామం, బెంగళూరు, కర్ణాటక-560049 & డి.నెం.32-46, బొమ్మల కాలని, ఖిల్లా రోడ్డు, కొండపల్లి, యన్.టి.ఆర్ జిల్లా-521228. & ఫ్లాట్ నెం.201, 1వ అంతస్తు, శేషాద్రి నిలయం అపార్ట్‌మెంట్స్, శాలిపేట, పద్మావతి గార్డెన్స్ దగ్గర, పోరంకి, విజయవాడ-521137.

స్థిరాస్తి వివరములు: షెడ్యూల్డ్-ఏ: కృష్ణాజిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్, పోరంకి గ్రామం మరియు పంచాయతి, ఆర్.యస్.నెం.312/5, ఫ్లాట్ నెం.4,5,6లో మొత్తం 713.25 చ॥గ॥ల ఇంటి స్థలంలో 47.55 చ॥గ॥ల అవిభాజ్య మరియు అనిశ్చితపు వాటా ఈ దిగువ హద్దులలో **తూర్పు:** కీలారు కుటుంబరావు గారి ఆస్థి-111.11 అ॥లు, **దక్షిణం:** వెలివెల రామ తులసమ్మ మరియు ఇతరులు అమ్మిన ఆస్థి-57.9 అ॥లు, **పడమర:** 33 అడుగుల వెడల్పు రోడ్డు-111.11 అ॥లు, **ఉత్తరం:** కోగంటి రాజేంద్రప్రసాద్ గారి ప్లాట్ నెం.3 ఆస్థి-57.9 అ॥లు. షెడ్యూల్డ్-బి: పైన తెలుపబడిన షెడ్యూల్-ఏ ఆస్తిలో నిర్మించిన "శేషాద్రి నిలయం అపార్ట్‌మెంట్స్"లో మొదటి అంతస్తులో 889 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 160 చ॥అ॥ల కామన్ ఏరియా, 60 చ॥అ॥ల పార్కింగ్ ఏరియా మరియు సామన్య సౌకర్యాలు నీరు, డ్రేనేజి, దారి మరియు మెట్లు, ఇతర సౌకర్యాలతో గల ఫ్లాట్ నెం. 201 ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** కామన్ కారిడార్, మెట్లు & ఓపెన్ టూ స్కై, **పడమర:** ఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** ఓపెన్ టూ స్కై.

రిజర్వు ధర రూ. 32,02,000/- **ధరావత్తుధర రూ .3,20,200/-**

ఆస్థి అమ్మకం యొక్క నియమ నిభంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ **www.unionbankofindia.co.in and https://ebkay.in** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్థి పరిశీలన కోసం అధీకృత అధికారి/చీఫ్ శ్రీమతి మనీషా ఠాకూర్ మేనేజర్‌ను సంప్రదించగలరు. ఫోన్:**9786792969 (M)**, **బ్రాంచ్ మెయిల్ ఐడి: ubin0801348@unionbankofindia.bank** నందు చూడగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదిన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద దీనిని నోటిసుగా పరిగణించవలెను.

తేది : 10-12-2024
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గుడివాడ ఆర్.సి.ఎం. చర్చిలో ఆకట్టుకున్న క్రీస్తు జన్మించిన పశువుల పాక నమూనా

క్రీస్తు జన్మదిన సందేశాన్ని అందిస్తున్న ఫాదర్లు మైఖేల్, శ్రీకాంత్

చల్లపల్లిలో వస్త్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వాడవాడలా క్రిస్మస్ వేడుకలు

లోకరక్షకుడు నేడు పుట్టెను.. అంటూ పట్టణంలోని పలు చర్చిలలో బాలయేసు జన్మదిన వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. క్రీస్తు ఆగమనాన్ని స్వాగతిస్తూ పలు దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గీతాలాపనలు చేశారు.

ప్రజాశక్తి - గుడివాడ : బుధవారం రాత్రి నుండే ఆర్‌సియం చర్చిలలో క్రైస్తవ విశ్వాసులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ఏలూరు రోడ్‌లోని మౌంట్ కార్మెల్ ఆర్‌సిఎం దేవాలయం, కోతిబొమ్మ సెంటర్‌లోని అవిలాపురి చిన్న తేరాజమ్మ ఆర్.సి.ఎం.-2 దేవాలయంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవ విశ్వాసులతో మతాలకు అతీతంగా వేలాది మంది ప్రజానీకం పాల్గొన్నారు. రాత్రి 11 గంటల సమయంలో స్థానిక ఏలూరురోడ్డులోని ఆర్‌సిఎం చర్చిలలో ఫాదర్లు గుజ్జుల మైఖేల్, శ్రీకాంత్‌లు, గుడ్‌మన్‌పేట చర్చిలో విచారగురువు ఎం.లూయిస్‌రాజు, బిషప్ ఫాదర్ బొడ్డు ఆనందబాబుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో సందేశాన్ని అందించి క్రీస్తు జనన పశువుల కొట్టం(స్ర్కిబ్) ప్రారంభించి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చర్చి ఆవరణలో జరిగిన వేడుకల్లో వేలాది మంది ప్రజానీకాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ 2024 సంవత్సరాల క్రితం ఏ పాపము ఎరుగని కన్య మరియను ఎన్నుకుని దేవదూతలను ఆమె వద్దకు పంపించి శుభవచనాలు పలికారన్నారు. 9 నెలల అనంతరం మరియమాతకు బెత్లెహెంలోని ఒక పశువుల పాకలో ఏసు జననం జరిగిందన్నారు. ఆనాటి నుండి ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 25న క్రీస్తు జననానికి సూచికగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకోవటం జరుగుతుందన్నారు. విశ్వాసులు అలపించిన గేయాలు అకర్షించాయు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ అధ్యక్షులు ఏలేటి విలియం జోషి, సభ్యులు, బేజం సువర్ణరాజు, మెండా కిరణ్, తోట బేనర్జీ, అంతోని, క్రీస్తురాజు, భాస్కర్, వి.జీవరత్నం, విచారణ పరిధిలోని సిస్టర్స్, ఉపదేశకులు, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఏలూరు రోడ్డులోని ఆర్‌సియం చర్చిలో అర్ధరాత్రి జరిగిన ప్రార్థన కార్యక్రమంలో విశ్వాసులకు శుభాకాంక్షలు తెలిపారు.

పమిడిముక్కలలో ...

పలు చర్చిలలో...

పట్టణంలోని వాడవాడలా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్‌లోని సిఎస్‌ఐ చర్చిలో, సత్యనారాయణపురంలో ఫుల్‌గాస్పెల్ చర్చిలో అప్పికట్ల జాషువ, పెద్దకాల్వసెంటర్‌లోని గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్‌లో పాస్టర్ సజ్జా బర్నబాస్, నాగవరప్పాడులోని రివైవల్ పెంతుకొస్తు మినిస్ట్రీస్, చౌదరిపేటలోని షారోను ప్రార్థనా మందిరం మందపాడులో ఫిలదెల్ఫియ ప్రార్థన మందిరంలో, సీయోను గాస్పెల్ ఫెలోషిప్ చర్చి, పెదఎరుకపాడులోని న్యూలైఫ్ ప్రార్థనా మందిరము, బాపూజీనగర్‌లో సెయింట్ దేవదాసు చర్చి, కార్మికనగర్‌లో బైబుల్ మిషన్ సీయోను ప్రార్థనమందిరం, నాగవరప్పాడులోని క్రీస్తు ప్రేమ సువార్త మందిరం, మందపాడు కొత్తకాలనీలో బేతెస్థ ప్రార్థనా మందిరం, పంచవటీ కాలనీలో నూతన యేరూషలేము ప్రార్థనా మందిరము, పెదఎరుకపాడు ఇమ్మానియేలు చర్చిలో, బిలీవర్స్ ఫెలోషిప్, సిఎస్‌ఐ చర్చిలతో పాటు పట్టణంలోని పలు చర్చిలలో క్రైస్తవ బోధకులు క్రీస్తు జన్మదిన సందేశాన్ని విశ్వాసులు అందించారు.

గుడ్లవల్లేరు : మండలంలోని పలు గ్రామాల్లోని క్రైస్తవ దేవాలయాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుడివాడ ఎంఎల్‌ఎ వెనిగండ్ల రాము, కృష్ణ కేక్‌లు ప్రతి చర్చికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. మండలంలోని మామిడికోళ్లలోని చర్చిల్లో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రిస్మస్ కేకులను వైసిపి రాష్ట్ర లీగల్ సెల్ మాజీ కన్వీనర్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది చిత్తర్వు నాగేశ్వరరావు కట్ చేశారు. తొలుత ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అన్ని చర్చలకు ఆయన ఆర్థిక సాయంతో కేకులు, పండ్లను అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, దైవ సేవకులు, విశ్వాసులు పాల్గొన్నారు.

వస్త్రాలు పంపిణీ

చల్లపల్లి : ఏసుప్రభువు దీనులకై ఉద్భవించిన దేవుడు అని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. బుధవారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలోని గోల్డెన్ క్యాండిల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. డాక్టర్ సురేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఐవిఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 90 మంది నిరుపేదలకు డాక్టర్ సురేష్ - రోజా దంపతులు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి విజయ, సోఫీ, పాస్టర్ బసవరావు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** ఏసుక్రీస్తు పాపుల కొరకు భూమిపై జన్మించి ప్రతి ఒక్కరి జీవితాలలో ఉజ్జీవము నింపడానికి ఆయన జన్మించారని మేడూరు సిబిసిఎంసి పాస్టర్ రాజరత్నం అన్నారు. బుధవారం పమిడిముక్కల మండలంలోని లంకపల్లి మేడూరు కృష్ణాపురం మంటాడ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా యాత్రికులు నూతన వస్త్రాలు ధరించి కొవ్వొత్తిలతో ప్రత్యేక ప్రార్థనలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరంకిలాకు పెంతెకోస్తు చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. **ఉయ్యూరు :** క్రిస్మస్ పండుగను క్రైస్తవులు భక్తిశ్రదలతో జరుపుకున్నారు. ఉయ్యూరు ఐలో బెన్నిట్ చర్చి, ఇమ్మానుయేల్ చర్చి, సిఎస్‌ఐఐ చర్చిలతో పాటు ఇతర చర్చిల్లో క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముదునూరు, ఇతర ప్రాంతాల చర్చిల్లో జరిగిన ప్రార్థనల్లో జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు దండమూడి చౌదరి పాల్గొని, స్వీట్లు పంపిణీచేశారు. ప్రపంచమానవాళికి అత్యుత్తమ జీవన మార్గం చూపి, దైవకు మారుడిగా ఆరాధించబడుతున్న ఏసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని క్రైస్తవులకు పలువురు రాజకీయ నాయకులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

అవనిగడ్డ : క్రైస్తవులంతా నూతన వస్త్రాలు ధరించి పరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అవనిగడ్డ పంచాయతీ శివారు కోటగిరి లంకలోని ఆర్‌సిఎం చర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో విచారణ గురువు సురేష్ మెర్లో పాల్గొని క్రీస్తు శాంతి సందేశాన్ని అందజేశారు. మండలంలోని కొత్తపేట మోదుమూడి బంధలాయి చెరువు పులిగడ్డ గ్రామాల్లోని ఆర్‌సిఎం చర్చిలతో పాటు పలు క్రైస్తవ దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వేలాదిగా క్రైస్తవ సోదరులు పాల్గొని క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

అవనిగడ్డలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్‌ఎ మండలి బుద్ధ ప్రసాద్ శాంతి సహనం ఉద్బోధించిన మహనీయుడు యేసుక్రీస్తు అని, పేదలకు విద్య వైద్యం అందించి అభాగ్యులకు అన్నార్థులకు ఆసరాగా నిలిచే క్రైస్తవ సోదరుల సేవానిరతి స్ఫూర్తిదాయకం అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ క్రీస్తు శాంతి సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరారు. నియోజకవర్గ యువ నాయకులు సెయింట్ ఆన్స్ పాఠశాలలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ నియోజకవర్గాల్లోని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

గన్నవరం : క్రైస్తవ సోదరులు ప్రతి ఇంట క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రార్థన మందిరాల్లో ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. గన్నవరం, దాబాజీగూడెం, ముస్తాబాద్ కేసరపల్లి, సూరంపల్లి, చిన ఆవుటపల్లి గ్రామాల్లో ప్రత్యేకంగా అలంకరించిన చర్చిల్లో పాస్టర్లు ప్రార్థనలు చేయడంతో పాటు క్రీస్తు విశిష్టతను తెలిపారు. పలువురు పెద్దలు పేదలకు నూతన దుస్తులను పంపిణీ చేశారు.

ఘంటసాల : పాపుల జీవితాల్లో వెలుగు నింపడానికే యేసుక్రీస్తు లోకంలో జన్మించారని దైవజనురాలు కావూరి దేవమణి ధనరాజు అన్నారు. ఘంటసాల గ్రామంలోని గిల్గాలు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు దైవజనురాలు కావూరి దేవమణి ధనరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గిల్గాలు చర్చిల్లో పాస్టర్లు కె.దానియేలు రాజు, నవీన్‌బాబు, ప్రేమ్‌చంద్, డాని క్రిస్మస్ సందేశం అందించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దైవజనులు, గ్రామ సర్పంచ్ బి.వెంకటేశ్వరమ్మలు క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఒకరికి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ముందుగా విశ్వాసులు ఆలపించిన క్రిస్మస్, క్రైస్తవ అధ్యాత్మిక గీతాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. తాడేపల్లి గిల్గాలు చర్చిలో కె.సతీష్ పాల్, తెలుగురావుపాలెం హోసన్నా మందిర్లో పాస్టర్ కె.దైవ ప్రకాష్‌బాబు క్రిస్మస్ సందేశాలు అందించారు. ఈ కార్యక్రమంలో జి.చంటిబాబు, సురేష్, కె.రంగారావు, ప్రసాద్, మేరిమ్మ, రాణిమ్మ, జమున, రమ్య, సుకీర్తి, విశ్వాసులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో

తోట్లవల్లూరు : మండలంలో క్రిస్మస్ వేడుకలను అన్ని గ్రామాల్లోని క్రైస్తవ సంఘాల్లో ఘనంగా నిర్వహించారు. నూతన రంగులతో చర్చిలను అలంకరించి, రకరకాల లైటింగ్‌లతో కొత్త కాంతులను నింపి క్రీస్తు జన్మదిన వేడుకకు ప్రత్యేకమైన క్రిస్మస్ కేకులను కట్ చేసి చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ప్రేమ, శాంతి, త్యాగం, పరోపకారం క్రీస్తు బోధలను, లోక రక్షణకు క్రీస్తు పుట్టుక విధానం గురించి చర్చిల్లోని పాస్టర్లు విశ్వాసులకు వివరించారు. మండలంలోని 16 గ్రామాల్లోనూ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తోట్లవల్లూరు దైవ స్వరూపి ప్రార్థన మందిరంలో పాస్టర్ వల్లూరు సలోమాన్, శాలెం, దేవరపల్లి సిబిసిఎన్‌సి ప్రార్థన మందిరంలో పి.రాజారత్నం, మరనాత విశ్వాస సమాజ మందిరంలో పాస్టర్ చంద్రశేఖర్ క్రీస్తు బోధన వివరించి క్రిస్మస్ కేకు కట్ చేశారు. కులమతాలకు అతీతంగా పెనమకూరులో మాజీ సర్పంచ్ మరీదు నాగేశ్వరావు చేతుల మీదగా భారత యువజన సంఘం వారి ఆధ్వర్యంలో గ్రామంలోని 13 చర్చిల్లో క్రిస్మస్ కేక్‌ను పంపిణీ చేశారు.

ట్రీ గార్డ్స్‌ను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

మొక్కల పరిరక్షణకు ట్రీ గార్డ్స్

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు : మొక్కల పరిరక్షణకు ట్రీ గార్డ్స్ చాలా అవసరమని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జగనన్న కాలనీలో 50 మొక్కలకు ట్రీ గార్డ్స్‌ను బుధవారం ఏర్పాటు చేశారు. గుడ్లవల్లేరు గ్రామస్తుల ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్, లయన్స్ సభ్యులు పెరుమాళ్ళు, నవాబు, సూరపనేని పరంధామయ్య, జంగం మోహనరావు, చిట్టిబాబు పాల్గొన్నారు.

చిరుజల్లులు.. రైతుల్లో గుబులు

పంట దెబ్బతినే అవకాశం

ప్రజాశక్తి - గన్నవరం : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ముసురు పట్టేసింది. మంగళవారం రాత్రి నుంచి వాతావరణం పూర్తిగా మారిపోయింది. ఆకాశం మేఘావృతమై మబ్బులు కమ్మింది. సాధారణం కంటే అధికంగా తీవ్రమైన చలిగాలులు వీస్తున్నాయి. ముసురు ప్రభావంతో చిరు జల్లులు, మోస్తరు వర్షం పడుతోంది. ముసురు తీవ్రత పెరిగే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలు రైతుల్లో ఆందోళన కలిగిస్తోంది. అయితే దాళ్వా వరిసాగు చేసేందుకు సన్నద్ధమవుతున్న రైతులకు మాత్రం వర్షం ఉపయుక్తంగా ఉంటుందని చెబుతున్నారు. గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లో మెట్ట గ్రామాల్లో సుమారు 3,300 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో మినుము సాగు జరిగింది. ప్రధానంగా మెట్ట భూముల్లో రైతులు మినుము సాగు చేశారు. ప్రస్తుతం మినుము పంట తీత దశలో ఉంది. ముందస్తుగా విత్తనాలు చల్లిన రైతులు మినుము పంట తీత పనులను చేపట్టారు. అయితే వరుసగా తుపాను, అల్పపీడన ప్రభావంతో మారు తున్న వాతావరణ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. తీత దశలో ఉన్న మినుము పంటకు తీవ్రమైన చలిగాలులు, వర్షం నష్టం కలిగిస్తుందని రైతులు చెబుతున్నారు. మినుము కాయలు పగిలిపోయి, పంట కల్లంలోనే వృథాగా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సెప్టెంబరులో వచ్చిన భారీ వర్షాలతో నష్టపోయిన రైతులు ప్రత్యామ్నాయంగా మినుము పంటను సాగు చేశారు. పంటచేతికి వచ్చే సమయంలో వర్షం రూపంలో నష్టాన్ని మిగుల్చుతుందని ఆవేదన చెందుతున్నారు. రబీ సీజన్లో మినుము విత్తనం చల్లిన పొలాలు మొలక దశలో ఉన్నాయి. ఈ దశలో వర్షం కారణంగా విత్తనాలు కుళ్లిపోయి, మొక్క చనిపోయే పరిస్థితి ఉందని రైతులు భావిస్తున్నారు. వర్షం పెరిగితే తోటల్లో నీరు నిలిచిపోతుందని అంటున్నారు. దాళ్వా సీజన్లో వరి సాగుకు వర్షం జీవం పోసినట్టే ఇప్పటికే బోర్ల సదుపాయం ఉన్న భూముల్లో రైతాంగం వరి నారుమడులు పోసుకున్నారు. 10 నుంచి 15 రోజులు వయస్సు గల నారుమడి మళ్లలో ఉంది నారుమడి ఎదుగుదలకు వర్షం ఉపకరిస్తుందని చెబుతున్నారు. వాతావరణం తేమగా ఉండటం, అదపా దడపా కురుస్తున్న వర్షాలకు పొలాల దమ్ము పనులు చేసి వరినాట్లకు భూములను సన్నద్ధం చేసుకుంటున్నారు. వాతావరణం అనుకూలంగా ఉండటంతో నారుమడి సంరక్షణ చర్యల్లో రైతులు నిమగ్నమయ్యారు. వర్షం పడితే కుళ్లు తెగులు మరింత ఉధృతం అయ్యే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మినుము పంట

స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-విజయవాడ: విద్యుత్ ఒప్పందాలను రద్దు, స్మార్ట్ మీటర్లను నిలిపివేయాలని కోరుతూ సింగనగర్ 58వ డివిజన్లో శివాలయం ఏరియాలో సిపిఎం ఆధ్వర్యంలో కరెంట్ బిల్లులను తగలబెట్టి బుధవారం నిరసన తెలిపారు. అనంతరం ధర్నా నిర్వహించారు. సిపిఎం డివిజన్ నాయకులు సిహెచ్ నాగార్జున అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిపిఎం సెంట్రల్ సిటీ నగర కమిటీ సభ్యులు చింతల శ్రీనివాస్, ఎస్కె నిజాముద్దీన్, నాయకులు సిహెచ్ నాగార్జున, ఎస్ విజయలక్ష్మి, పి ప్రసాద్, రామకృష్ణ, నాగిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

కట్టలేరు పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-తిరువూరు: రబీ పంటకు నీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు కట్టలేరు కాలువ పూడిక తీత పనులను ప్రారంభించినట్లు కట్టలేరు సప్లై ఛానల్ నీటి సంఘం అధ్యక్షులు బొంతు నాగమణి తెలిపారు. బుధ వారం పూడిక తీత పనులను చిట్టేల సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు, రైతులతో కలిసి ఆమె ప్రారంభించారు. కాలువకు ఇరువైపులా రైతులు సాగుచేస్తున్న దాల్వ సాగు పంటకు వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా కాలువలో పేరుకు పోయివున్న పూడికతీ తను తీయిస్తున్నట్లు నాగమణి చెప్పారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం ఉపాధ్యక్షులు నెక్కడుపు నాగేశ్వరరావు, పిఎసీస్ మాజీ అధ్యక్షుడు నెక్కడపు శ్రీనివాసరావు, నీటి సంఘం డైరెక్టర్లు అను మోలు వెంకటేశ్వరరావు, బొంతు మాధవరావు, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, షేక్ మస్తాన్, ఇమామ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-నందిగామ: ఫ్యూచర్ లీడర్స్ ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నందిగామలో డిసెంబర్ 27, 28 తేదీల్లో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 27న హైస్కూల్ బాలికలకు, మహిళలకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు, 28న హైస్కూల్, కళాశాల బాలురకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు, 29 ఆదివారం ఉదయం బాల బాలికలకు వక్తృత్వ పోటీలు, మహిళలకు డాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరు పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించాలని వారు కోరారు. జనవరి 5వ తేదీన ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు జరగబోయే ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేస్తారు.

జర్నలిస్టుకు చేయూత

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలో పలు దినపత్రికలు పంపిణీ చేస్తూ ఆనారోగ్యంతో బాధపడుతున్న న్యూస్ పేపర్ ఏజెంట్, సన్‌ఫ్లవర్ పేపర్ విలేకరి రాఘవాపురపు వెంకటేశ్వరరావుకు ఎపి వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు ఆకుల వెంకటనారాయణ

స్పందించి 25 కేజీల బియ్యం బస్తా, పండ్లు బుధవారం పంపిణీ చేశారు. వెంకటేశ్వరరావు గత కొన్ని రోజుల నుండి కిడ్నీ, లీవర్ సమస్యలతో బాధపడుతూ ఇంటికే పరిమితమయ్యారు. ఈ క్రమంలో ఆ కుటుంబానికి సాయం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లూరు రవిశేఖర్, మండూరి శ్రీనివాసరావు, అరిగెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



భవానీపురంలో...

ఇబ్రహీంపట్నంలో...

జగ్గయ్యపేటలో...

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-భవానీపురం: కులాలు, మతాలు కంటే మానవత్వమే సమాజానికి మేలు అని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ తెలిపారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని సితార సెంటర్‌కు సమీపంలోని ఫిలదేల్ఫియా ఎ.జి చర్చిలో బుధవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ చార్లెస్ జాకోబ్, చార్లెస్ ఫిలిప్ జాకోబ్‌లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, కూటమి నేతలు నాగుల్ మీరా, బుల్లా విజయ్, బొమ్మసాని సుబ్బారావు, అబ్దుల్ ఖాదర్, తిరుపతి అనూష, తిరుపతి సురేష్, రౌతు రమ్య, మైలవరపు కృష్ణ, బొమ్ము గోవిందు, తదితరులు పాల్గొన్నారు. విద్యాధరపురం కొట్టేటి కోటయ్య వీధిలో గల షాలేము మినిస్ట్రీస్ చర్చిలో రెవరెండ్ పుట్ల శామ్యూల్ సుమంత్ క్రిస్మస్ సందేశాన్ని వివరించారు. **తిరువూరు:** క్రిస్మస్ పర్వదినాన్ని తిరువూరు మండల, పట్టణంలో క్రైస్తవులు భక్తిశ్ర ద్ధలతో జరుపుకున్నారు. బుధవారం తెల్లవారు జాము నుండే చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాజీవ్‌నగర్ తిరువూరు మధిర రోడ్డులో వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. **నందిగామ:** నందిగామ మండలంలో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున క్రైస్తవులు స్నానమాచరించి నూతన వస్త్రాలు ధరించి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ కేకలు కట్ చేశారు. ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. **విజయవాడ :** నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిసిసి ఉపాధ్యక్షులు వి. గురునాథం, పిసిసి మాజీ ఉపాధ్యక్షుడు మీసాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులు బైపూడి నాగేశ్వరరావు, షేక్ కుర్షిదా, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ అన్సారి, పిసిసి మాజీ అధికార ప్రతినిధి బేగ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక నిక టిడిపి కార్యాలయంలో బుధవారం క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అద్యక్షుడు క్రిస్మస్ కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేమా వెంకట్రావు, గుత్తా రత్నం, నన్నపనేని బాపు, దాసరి రాము,శంకర్, అజయ్, రొంపిచర్ల శ్యాం, అరుణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** మండల కేంద్రంలో గల సిఎస్ఐ క్రైస్ట్ చర్చిలో రెవరెండ్ జి విశ్వనాథ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకుడు బొమ్మిన కోటేశ్వరరావు టిఫిన్ ఏర్పాటు చేశారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కెవివి సత్యనారాయణ (విజయబాబు) యూత్ ఆధ్వర్యంలో తెలుగు యువత మండల మాజీ అధ్యక్షుడు ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు) ద్వారా మండలంలో ఉన్న 125 చర్చీలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా కేకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు సుకుమార్ రెడ్డి, ప్రణయ్, చీపు కృష్ణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ రావు, శివు, గోపె శ్రీనివాసరావు పాల్గొన్నారు. **మైలవరం:** మండలంలో ఆర్‌సియం, సిఎస్ఐ, హెబ్రోన్, పెంతుకోస్తు, ఐపిసిసి పలు చర్చిలో క్రిస్టమస్ పండుగ ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేశారు. పండ్లు, చాక్లెట్లు, పులిహోర, ఫలహారము పంచి పెట్టారు. **ఇబ్రహీంపట్నం:** కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ పాస్టర్ మోగులూరి ఎలీషా మాట్లాడుతూ సర్వలోక పాప పరిహారార్థమై ఏసుక్రీస్తు మానవుడిగా జన్మించాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అక్కల గాంధీ, టీడీపీ కొండపల్లి పట్టణ అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాసరావు, మైలా సైదులు తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** క్రీస్తు బోధనలు ప్రజలను సన్మార్గంలో నడిపించేందుకు దోహదపడతాయని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తెలిపారు. మండలంలోని షేర్ మహమ్మద్‌పేట క్రాస్ రోడ్ సమీపంలో గెలీలియో బాపిస్ట్ మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. జయంతిపురం గ్రామంలో ఆమోద ఇండస్ట్రీ అధినేత యు.కొండలరావు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక ప్రార్థనలో నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరు రవి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని క్రిస్టియన్ పేటలో క్రిస్టియన్ సోదరులు ఏర్పాటు చేసిన పశువుల పాకలను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సందర్శించి కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విజయవాడలో...

జగ్గయ్యపేటలో...



రెడ్డిగూడెంలో...

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఈ నెల 28, 29 తేదీల్లో విజయవాడలో జరిగే ఎన్టీఆర్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా మహాసభల సందర్భంగా నగరంలోని ఎంబి భవన్‌లో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న 5 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ విడుదల చేయక పోవడంవల్ల విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, అప్పులు చేసి కళాశాలకు ఫీజులు కట్టాల్సి వస్తుందని, ఫీజులు కట్టలేనీ విద్యార్థులు చదువు మధ్యలోని మానేస్తున్నారని అన్నారు. విద్య శాఖ మంత్రి లోకేష్ బాబు గుడ్ న్యూస్ పేరుతో ట్వీట్లు పెట్టడం తప్ప ఈ విద్య సంవత్సరం ఒక్క రూపాయి కూడా విద్యార్థులు ఇవ్వలేదన్నారు, ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఫీజు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి విద్యార్థికి సంవత్సరనికి 15000 తల్లికి వందనం ఇస్తామని ఇప్పుడు దానిగురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం దారుణ అని అన్నారు. జీవో 77 రద్దుచేసి పీజీ చదువుతున్నా విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్ చేస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ నిధులు కేటాయించి నూతన భవనాలు, మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేసి పెండింగ్ లో ఉన్న మెస్ అండ్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ తీసుకోవడం జరుగుతుందని. ఈ మహాసభలలో ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణ్ రావు, రాష్ట్ర నాయకులు ముఖ్యఅతిదులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, మాధవ్, విజయవాడ నగర నాయకులు ఓజేశ్వేన్, వాసు, కుశల్ కుమార్, ఇనోష్ తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో భారీ వర్షం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలో బుధవారం భారీ వర్షం కురిసింది. గత రెండు రోజులు గా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో నందిగామ మండలంలో పలు చోట్ల చిరు జల్లులు పడుతున్నాయి. అకాల వర్షాలకు నందిగామ లో పలు రహదారులు బురదమైనాయి. రహదారులు చిత్తడి చిత్తడి అయినాయి. ప్రజలు నడవటానికి సైతం ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు పూర్తిగా ద్వంసమై రాకపోకలకు ఇబ్బందులు కలుగు తున్నాయి. నందిగామ గాంధీ సెంటర్ లో ప్రదాన రహదారులు పూర్తిగా దెబ్బ తిని బురదమయింది. నందిగామ-గాంధీ సెంటర్- రామన్నపేట రహదారులు పూర్తిగా ద్వంసమై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. పాత జిల్లా కోర్టు వద్ద రామన్నపేట రహదారి కోతకు గుర్రై గుంటలు పడి పూర్తిగా ద్వంసమై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు కలుగుతుంది.

అల్పపీడనంతో పంటలకు తీవ్ర నష్టం

అల్పపీడనంతో పంటలకు తీవ్ర నష్టం ఏర్పడింది. వరి పంట కోతకు వచ్చి ధాన్యం కల్లాలలో ఉండటంతో రైతులు తీవ్ర నష్టపోతున్నారు. ధాన్యం పంటలకు కనీసం గిట్టుబాటు దర లేదు. మిర్చి రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. పత్తి పంటలకు కూడా ఈ వర్షం తీవ్ర నష్టం కలిగిస్తుంది. పత్తి తడిసిపోయింది.

కన్నెత్తి చూడని వ్యవసాయ అధికారులు

- తెలిసినవే పిచికారీ చేస్తున్న రైతులు

నేలకొండపల్లి గ్రామంలో ఆశాజనకంగా ఉన్న మినుము పంట

ప్రజాశక్తి - పెడన : దాదాపు మండలంలో 10వేల హెక్టార్లకు పైగా ఆరుతడి పంటలైన మినుము, వేరుశెనగ సాగుతున్నాయి. కానీ వీటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు చేయాల్సిన సంబంధిత అధికారులు మాత్రం గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించిన దాఖలాలే కరువయ్యాయి. వివరాల్లోకెళితే మండల పరిధిలోని పంటలైన మినుము, వేరుశనగ పంటలను రెండో పంటగా సాగిస్తున్నారు. వీటిల్లో వచ్చే బంగారు తీగ, పల్లాకు తెగులతో పాటు పలు వ్యాధుల నుంచి అవగాహన కల్పించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు కనిపించకపోవడంతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. అసలే అంతంతమాత్రంగా నెట్టుకొచ్చిన ఖరీఫ్ సాగు బదులుగా ఈ ఆరుతడి పంటలు అతి భారంగా మారాయని రైతులు పేర్కొంటున్నారు. మండల పరిధిలోని పెనుమల్లి, నేలకొండపల్లి, దిరిశవల్లి, నందిగామ, గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో ఇప్పటికే ఆరుతడి పంటలైన మినుము, వేరుశనగ పూత దశలో ఉన్నాయి. వీటితోపాటు దేవరపల్లి, ఎస్వీ పల్లి, చేవేంద్రా గురువిందు గుంట పలు గ్రామాల్లో మినుము పంట ఆశాజనకంగా ఉంది. అయితే ఈ పంటలో వచ్చే బంగారు తీగ, పలు వ్యాధులపై అవగాహన కల్పించాల్సిన అధికారులు కార్యాలయంలో విధులు రావడం లేదంటూ రైతులు ఆరోపిస్తున్నారు. అయితే తమకు తెలిసిన బంగారు తీగ వ్యాపించకుండా ఉండేందుకు పిండి మెల్ల దిన్, పల్లకి తెగులు రాకుండా మందులను పిచికారి చేస్తున్నారు. వీటిలో బంగారు తీగ వ్యాపించకుండా ఉండేందుకు పిండి మెల్లథీన్‌తో కలిపి 15 కేజీలు యూరియా ఒక్కో ఎకరానికి చదువుతున్నారు. ఎస్టిమోఫైడ్ దోమల ముందును ప్రతి పదిరోజుల్లో ఓసారి పిచికారి చేస్తున్నారంటూ రైతులు వాపోతున్నారు. దీనివల్ల రైతులపై అధిక భారం పడుతుందంటూ చెబుతున్నారు. వీటిపై ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన వ్యవసాయ శాఖ సహాయకులు, అధికారులు గ్రామాల్లో పర్యటించడం లేదంటూ రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి క్రింది స్థాయి అధికారులు కార్యాలయాల్లోని కుర్చీలు వదిలి గ్రామాల్లో పర్యటించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు.

బంగారు తీగ వ్యాపించకుండా పిచికారి చేస్తున్న మందు

ఎకరానికి రూ.వెయ్యి ఖర్చవుతుంది : నాగేశ్వరరావు, నేలకొండపల్లి, రైతు

'ఎకరానికి ఒక్కసారి పిచికారి చేయడానికి రూ.1000 ఖర్చు అవుతుంది. రైతు రాజులపాటి అంకబాబు గురువిందు గుంట, బంగారు తీగ మందు చల్లడానికి ఒక్క ఎకరానికి రూ.1000 ఖర్చవుతుంది. మొక్క మూడో ఆకు వేసిన దశ నుంచి 15 రోజులకు ఒకసారి పిచికారి చేయాల్సి వస్తుంది. అది కూడా పురుగుమందుల షాపులోని యజమానులు ఇస్తేనే ఉపయోగిస్తున్నాం. పంట చేతికొచ్చింది తర్వాత వాడిన రసీదులు కూడా ఆ యజమానులు ఇచ్చిన విధంగానే చెల్లిస్తా'

దోమ మందు పిచికారి చేస్తున్నాం : రాజులపాటి అంకబాబు, గురువిందగుంట గ్రామ రైతు

ప్రతి ఏడాది లాగానే ఈసారి కూడా పల్లాకు తెగులు రాకుండా ముందు నుంచి దోమ ముందు పిచికారి చేస్తున్నా. మొక్క దశ నుంచి కాయ తయారయ్యే వరకు నాలుగు సార్లు ఈ మందును చల్లుతున్నాం. దీనివల్లనే ఒక్క ఎకరానికి 1200 నుంచి 1500 ఖర్చు అవుతుంది. ఏనాడు వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు సలహాలు ఇచ్చిన దాఖలాలు లేవు. అసలు వ్యవసాయ శాఖ అధికారి ఎవరో కూడా తెలియదు.

విద్యుద్ఘాతంతో పంచాయతీ స్వీపర్ మృతి

ప్రజాశక్తి - కోడూరు : కోడూరు మండలం పిట్టల్లంకలో విద్యుత్ షాక్‌తో పంచాయితీ స్వీపర్ తెనాలి రంగారావు (54) మృతి చెందాడు. స్వీపర్‌గా పని చేస్తున్న రంగారావు బుధవారం వాటర్ ట్యాంక్ నిండటంతో ఆపేందుకు వెళ్ళాడు. స్విచ్ ఆపుతుండగా కరెంట్ షాక్‌కు గురై పడిపోయాడు. వెంటనే స్థానికులు అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

మృతి చెందిన దొడ్డి జగన్‌మోహనరావు

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గుడివాడ : ఆర్‌టిసి బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన బుధ వారం పట్టణంలో చోటు చేసుకుంది. 1 టౌన్ ఎస్ఐ గౌతమ్‌కుమార్ తెలిపిన వివారల ప్రకారం దొడ్డి జగన్మోహనరావు(54) బంటుమిల్లి రోడ్డులోని శివాలయంలో పూజలు నిర్వహించుకుని బుధవారం ఉదయం వస్తుడగా, ఆర్‌టిసి బస్సు ఢీకొంది. ఈ ఘటనలో జగన్మోహనరావు అక్కడికక్కడే మృతి చెందనట్లు ఎస్ఐ గౌతమ్‌కుమార్ తెలిపారు. జగన్మోహనరావు కుమారుడు గిరిష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

బోళ్లపాడుకు చెందిన గుంటక శైలజకు ఎల్‌ఒసి అందజేస్తున్న ఎంఎల్ఎ బోడె ప్రసాద్

సిఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఒసి అందజేత

ప్రజాశక్తి - ఉయ్యూరు : బోళ్లపాడుకు చెందిన గుంటక శైలజ వైద్యఖర్చులకు ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి రూ.3.5 లక్షల ఎల్‌ఒసి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ బుధవారం అందచేశారు. శైలజ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ద్వారా దరఖాస్తు చేసుకుంది. ఆమేర మంజూరైన మొత్తానికి సంబంధించి ఎల్‌ఒసిని అందచేశారు. జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, ఉయ్యూరు చైర్మన్ వి.సత్యనారాయణ, టీడీపీ నాయకులు కె.వాసు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

29న ఐఎస్ఎ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్తియాలజిస్ట్స్ (ఐఎస్ఎ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈనెల 29న విశాఖపట్నంలో జరుగుతుందని ఎఎస్ఐ రాష్ట్ర అకడమిక్ చైర్మన్ డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ సూరిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ మాదన్మోహన్‌రెడ్డి తెలిపారు. 2025లో నిర్వహించే సౌత్ జోన్ కాన్ఫరెన్స్ గురించి చర్చించనున్నట్లు తెలిపారు. ఐఎస్ఎ విశాఖపట్నం సిటీ బ్రాంచ్ ఆధ్వర్యాన జరిగే ఈ సమావేశంలో జాతీయ పూర్వ అధ్యక్షులు డాక్టర్ చక్రరావు, డాక్టర్ భీమేశ్వర్, డాక్టర్ కామేశ్వరరావు, డాక్టర్ కుచేలబాబు, డాక్టర్ కిరణ్, ప్రశాంతితోపాటు పలువురు ఇసి సభ్యులు పాల్గొంటారని వారు తెలిపారు.

రైతులతో డీసీ చైర్మన్ ముఖాముఖి

ప్రజాశక్తి - ఉయ్యూరు : సాగునీటి కాల్వల పరిస్థితిపై కంకిపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ దేవినేని రత్నభూషణ్ బుధవారం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. గండిగుంటలో ఉయ్యూరు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు నాదెళ్ల యుగంధర్ ప్రసాద్ నివాసం వద్ద స్థానిక రైతులతో సమావేశమయ్యారు. ఉయ్యూరు సంఘం పరిధిలో కాల్వల పరిస్థితిని అడిగి తెలుసుకుని కాల్వల నిర్వహణ, చివరి భూములకు కూడా సాగునీరందేందుకు అవసరమైన చర్యలు, సూచనలు తెలుసుకున్నారు. ఇరిగేషన్ డిఇ వీరాంజనేయులు, కంకిపాడు ఏఈ నాగబాబు పాల్గొన్నారు.

సూరత్‌తో సూయెజ్ వాటర్ శుద్ధితో ఆదాయం

కొమ్మారెడ్డి పట్టాభిరామ్

ప్రజాశక్తి - విజయవాడ : సూరత్ నగరంలో సూయెజ్ వాటర్‌ను డ్రింకింగ్ వాటర్ స్థాయికి శుద్ధి చేయడం అభినందనీయమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. గత కొద్ది రోజులుగా దేశంలోని వివిధ రాష్ట్రాలు పర్యటించి అక్కడి నగరాల పారిశుధ్య నిర్వహణకు అధికారులు ఎలాంటి విధానాలు అమలు చేస్తున్నారు అనే విషయాలు తెలుసుకోవడానికి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఆయన సభ్యుల బందం వరుస పర్యటనలు చేస్తూ అధ్యయనం చేస్తున్న సంగతి తెలిసిందే.. దీనిలో భాగంగా కొమ్మారెడ్డి గుజరాత్ నగరంలోని సూరత్ మహానగరంలో పర్యటించారు..అక్కడ పారిశుధ్య నిర్వహణకు అవలంభిస్తున్న విధి విధానాలను పరిశీలించారు. ఒకప్పుడు పారిశుధ్య లేమితో మురికి కూపంలా ఉండటమే కాకుండా "ప్లేగు" వ్యాధి కూడా విస్తరించిన సూరత్ మహానగరం ఇప్పుడు పరిశు భ్రతలో దేశంలోనే ఒక అగ్రగామి నగరంగా రూపాంతరం చెందిందన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌తో పాటు లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కూడా అద్భుతంగా చేస్తున్నారని తెలిపారు. దాదాపుగా 2,285 కిలోమీటర్ల సూయెజ్ పైప్ లైన్ నెట్వర్క్‌ను ఏర్పాటు చేసుకుని 11 ఎస్టిపిల ద్వారా నగరంలో నుంచి వస్తున్నటువంటి దాదాపు 1076 ఎఎల్‌డి డ్రైనేజ్ వాటర్ మొత్తాన్ని ట్రీట్ చేస్తున్నారని, దానిని మరలా రెండవ సారి టెరిషరీ ట్రీట్మెంట్ కూడా చేసి సూయేజ్ వాటర్ నీ డ్రింకింగ్ వాటర్ స్థాయికి మారుస్తున్నారని పట్టభిరామ్ తెలిపారు. అలా నగరంలో నుంచి వస్తున్న డ్రెయినేజీ వాటర్ లో దాదాపు 30 శాతం అనగా 370 ఎంఎల్‌డి వాటర్‌ను చుట్టు పక్కల ఉన్న టెక్స్ టైల్ పార్క్స్ కి,పరిశ్రమలకి సరఫరా చేస్తున్నారని తెలిపారు. శుద్ధి చేసిన నీటిని పరిశ్రమలకు కూడా సరఫరా చేసి ఇప్పటివరకూ సూరత్ మునిసిపల్ కార్పొరేషన్ రూ.600 కోట్లు ఆర్జించి ఈ విదానాన్ని ఆదాయ వనరుగా కూడా మార్చుకుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో జనసాంద్రత ఎక్కువ కలిగిన తిరుపతి, రాజమండ్రి, విశాఖ, విజయవాడ, నెల్లూరు, కర్నూలు లాంటి అనేక నగరాల్లో పెద్దఎత్తున డ్రెయినేజీ ద్వారా వస్తున్న మురుగునీటిని అక్కడ ఉన్న ఎస్టిపీలను ఆధునీకరించి సూయేజ్ వాటర్‌ను డ్రింకింగ్ వాటర్ స్థాయికి మార్చి పరిశ్రమలకు తదితర అవసరాల వినియోగానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కషి చేస్తుందని తెలిపారు. త్వరలోనే ఆ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తుందని స్వచ్ఛాంధ్రా కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్పష్టం చేశారు.

పోరుబాట పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - అవనిగడ్డ : పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా ఈనెల 27న వైసిపి ఆధ్వర్యంలో చేపట్టబోయే పోరుబాట పోస్టర్లను మాజీ ఎంఎల్ఎ సింహాద్రి రమేష్ బాబు బుధవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎన్నికల ముందు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పి చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఆరు నెలల వ్యవధిలోనే విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నారని రమేష్ బాబు విమర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఆందోళన పోస్టర్లను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష పార్టీ నాయకులు మద్ది చిన్న చింతలపూడి బాలు గార్లపాటి గోపి కొల్లాల మధుసూదన్ రావు, సింహాద్రి రామచంద్రరావు, గరికపాటి కృష్ణారావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

దుర్గగుడి పరిసరాల్లో కమిషనర్ పర్యటన

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: భవాని దీక్షల విరమణ చివరి రోజు రద్దీ కారణంగా వారి విరమణ వస్త్రాల తొలగింపు పనులు వేగవంతం చేసి, శానిటేషన్ ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. భవాని దీక్ష విరమణ ఏర్పాట్లను కష్ణవేణి ఘాట్, సీతమ్మ పాదాలు, హెూల్డింగ్ ఏరియా, వినాయకుని గుడి, కెనాల్ రోడ్, దుర్గా ఘాట్, మోడల్ గెస్ట్ హౌస్ ప్రాంతాలన్నీ పర్యటించిన కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. భవాని దీక్ష విరమణకు వచ్చిన భక్తులందరూ ఎక్కువ శాతంతో ఉండటంతో రాత్రి వేళలో విఎంసి సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ చేస్తున్న పనిని వేగవంతంగా చేసి భక్తులందరికీ ఎటువంటి లోపం లేకుండా చేయాలన్నారు. భవాని దీక్ష విరమణ లో భక్తులు తీసే దుస్తులను ఎప్పటికప్పుడు కన్వేయర్ బెల్ట్ ద్వారా తీసివేయాలని, అవసరమైతే కన్వర్ బెల్ట్ ద్వారా తీసిన దుస్తులను వేసే ట్రక్కులను పెంచమని అధికారులను ఆదేశించారు.భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల త్రాగునీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా, భక్తుల రద్దీగా ఉండటం వల్ల త్రాగునీటిని స్టాక్ పాయింట్ నుండి వాటర్ పాయింట్ వరకు రవాణా చేసేటప్పుడు ఇంకొంచెం సమయం పడుతుంది కాబట్టి ముందుగానే అప్రమత్తంగా ఉంటూ ఆ రవాణా సమయం ఎంత పడుతుందో దానికి అనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేసుకుని త్రాగునీటి ప్యాకెట్లను, బాటిల్లను ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.దుర్గా ఘాట్ వద్ద గల మోడల్ గెస్ట్ హౌస్ లో ఉన్న కంట్రోల్ రూమ్ లో ఉండే సీసీ కెమెరాలు మరియు డ్రోన్ కెమెరా ద్వారా జరుగుతున్న పనిని, అధికారులను, సిబ్బందిని పరిరక్షించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక 15వ డివిజన్ రామలింగేశ్వర నగర లో క్రిస్మస్ పర్వదిన సందర్భంగా పలు చర్చిల లో ఆళ్ళ విజయలక్ష్మి జ్ఞాపకార్థం వారి భర్త ఆళ్ల రామరావు, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ళ చల్లా రావు చేతుల మీదుగా పేదలకు రూ.ఐదు వేల రూపాయల విలువ గల చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు, ప్రపంచ శాంతికి ప్రతీక ఏసు క్రీస్తు జననం అని, క్రీస్తు బోధనలు ప్రతీ ఒక్కరు ఆచారించలని అందరూ అయన మార్గం లో నడవాలని ప్రతీ ఒక్కరు సాటి మనిషి పట్ల ప్రేమఅభిమానం కలిగి ఉండాలనీ అమె కోరారు.పేదలకు సాయం చేయడం నిజమైన క్రిస్మస్ అన్నారు. క్రిస్మస్ పర్వదిన సందర్భంగా రామలింగేశ్వర నగర్‌లో పలు చర్చిలలో పేద మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్నా ఆళ్ల రామారావు కుటుంబానికి డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ అభినందలు తెలిపారు.

శివాలయం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-వత్సవాయి: పెనుగంచిప్రోలు గ్రామంలో నిర్మాణంలో ఉన్న శివాలయానికి వత్సవాయి మండలం కాకరవాయి గ్రామానికి చెందిన దొడ్ల రంగారావు, శృతి దంపతులు 5 లక్షల 116 రూపాయలు శంభు లింగేశ్వర స్వామి ట్రస్ట్ చైర్మన్ వాసిరెడ్డి బెనర్జీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భాస్కర శర్మ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మాట నిలబెట్టుకోవాలి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

తమ న్యాయమైన సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎసిసి కార్మికుల సమస్య పరిష్కారం చేస్తానని చెప్పిన మంత్రి నారా లోకేష్ మాట నిలబెట్టుకోవాలని, సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఏ ఐ ఎఫ్ టి యు నాయకులు కే ఆదినారాయణ అన్నారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని ఏసీసీ కార్మికుల రిలే నిరాహార దీక్షలు 22వ రోజైన బుధవారం కొనసాగాయి. ఈ దీక్ష లను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఏఐఎఫ్ టి యు నాయకులు కే ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏ సీసీ కార్మికుల సమస్యను మరింత జటిలం చేస్తున్న యాజమాన్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం మేతక వైఖరి అవలంబిస్తుందని అన్నారు. కార్మికులకు 42 కోట్ల రూపాయలు ఇవ్వాలని లేబర్ కోర్టు ఆర్డర్స్ ఉన్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించి, కార్మికులకు తగు న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. గత ఎన్నికల సమయంలో ఎసిసి కార్మికుల సమస్యను పరిష్కరిస్తానని చెప్పారని, తక్షణమే నారా లోకేష్ మాట నిలబెట్టుకోవాలని అన్నారు. అదే విధంగా తమ సమస్యను పరిష్కరించాలని క్రిస్మస్ పండగ రోజు కూడా దీక్షలలో కార్మికులు పాల్గొనడం అభినందించదగ్గ విషయమని సిఐటియు నాయకులు దుర్గారావు అన్నారు. ఈ దీక్షలలో కూర్చున్న తుపాకులు నాగేశ్వరరావు, ఎం సుబ్బారావు, ఎస్కే కాసిం, శంషుద్దీన్, ఎం శివరామయ్య లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ కన్వీనర్ కే స్టీవెన్, బి అంకయ్య, ఎం ఆశీర్వాదం,అరిష్, గురవయ్య, రమాదేవి, దుర్గ భవాని, సాంబయ్య, టి కృష్ణ, సూర్య ప్రకాష్, జానీ తదితరులు పాల్గొన్నారు.

భవానీలకు 'అమ్మ ఫ్రెండ్స్' ఆపన్నహస్తం

ప్రజాశక్తి-భవానీపురం: తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు నుంచి పెద్దసంఖ్యలో భవానీ భక్తులు విజయవాడకు తరలివస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. జై దుర్గ.. జై భవాని..జై జై భవాని అను నామం స్మరించుచూ గిరిప్రదక్షిణ చేశారు. లక్షలాదిగా తరలివచ్చే భవానీ భక్తుల కోసం అనేక స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయి. గిరి ప్రదక్షిణ మార్గంలో అడుగడుగున భక్తులకు కావలసిన అనేక వసతులను స్వచ్ఛందంగా ఏర్పాటు చేశారు. "అమ్మ ఫ్రెండ్స్ సర్కిల్" ఆధ్వర్యంలో గత పుష్కరకాలంగా భవానీ భక్తులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్యాధరపురం అప్పలస్వామి క్వారీ సెంటర్లో ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి 24 గంటల మొత్తం ఐదు రోజుల పాటు భక్తులకు 18 రకాల ప్రసాదాలు పంపిణీ చేశారు. చివరి రోజైన బుధవారం 108 మంది దంపతులతో చండీ హోమం నిర్వహించారు. దాతల సహకారంతో తమ కమిటీ భవాని భక్తులకు ప్రసాదాల పంపిణీతో పాటు పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేసవికాలంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఇటీవల బుడమేరు వరదల సందర్భంగా నిరాశ్రయులైన వారికి తమ సంస్థ తరపున సహాయ సహకారాలు అందించినట్లు అమ్మ ఫ్రెండ్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి వెంపరాల వెంకట భాస్కర్ తెలిపారు. 12 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ సంస్థ దాతల సహకారంతో దినదినాభివద్ధి చెందినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అమ్మ ఫ్రెండ్ సర్కిల్ అధ్యక్షులు ఓలేటి హరిబాబు, కార్యదర్శి వివి భాస్కర్, ట్రెజరర్ దూపగుంట్ల శ్రీనివాసరావు, తిరునగరి వెంకటేష్ పర్యవేక్షించారు.

పెనుగొండ 'దీపిక' తెలుగు సాహిత్యానికి కరదీపిక

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుకు ఎంపికైన అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారా యణకు బుధవారం అవగాహన సంస్థ ఆధ్వర్యం లో స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో అభినందన సభ నిర్వహిం చారు. విద్యావేత్త ఆర్.రాము ఈ సభకు అధ్యక్షత వహించారు.ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ భూసురుపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 50 ఏళ్లకు పైగా తాను నమ్మిన అరసంలో కొన సాగుతూ కార్యకర్తగా, నాయకుడిగా, రచయి తగా పెనుగొండ కృషి చేస్తున్నా రన్నారు. అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్ష పదవి చేపట్టిన తొలి తెలుగు రచయిత అని, పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం దక్కడం ఆయన ప్రతిభకు తగిన గుర్తింపు అన్నారు.

రాజధానిలో గులాబీల గుభాళింపు

పూలసాగుపై మక్కువ చూపుతున్న రైతులు

రాజధాని ప్రాంతం తుళ్లూరు - పెదపరిమి మధ్య గులాబీ సాగు

విక్రయానికి పూలు సిద్ధం చేస్తున్న మహిళ

ప్రజాశక్తి - తుళ్లూరు

'పూలలో రాణిగా పిలవబడే గులాబీ సాగు పట్ల రైతులు మక్కువ చూపుతున్నారు. సాగు ఆశాజన కంగా ఉండడంతో సంప్రదాయ పంటల వైపు నుంచి గులాబీల సాగు పట్ల రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. పెదపరిమి - తుళ్లూరు మధ్య గులాబీల సౌరభం చూపరులను ఆకట్టు కోవడంతో పాటు పరిసరాలను ఆహ్లాదకరంగా మారుస్తోంది. సౌందర్యాన్ని ఇనుమడింపజేసే ఔషధాలలో వాడడంతో పాటు పెళ్లి మండపాల అలంకరణ, పూజలు తదితర కార్యక్రమాలలో గులాబీలను వాడుతుంటారు. ఒకసారి మొక్క నాటిన తరువాత 5 – 6 ఏళ్ల పాటు దిగుబడి వచ్చే వీలువుంటుంది... 'తుళ్లూరు – పెదపరిమి మధ్య గులాబీల సాగు జరుగుతోంది. రాజధాని నిర్మాణం నుంచి మిన హాయించడంతో పెదపరిమిలో పంటల సాగు ప్రక్రియ కొనసాగుతోంది. ప్రధాన రహదారి పక్కన ఎర్రని గులాబీలు కంటికి ఆకర్షణీయంగా కనిపిస్తుండడంతో వాహనదారులు కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. వాహనాలు నిలిపివేసి గులాబీలను కొనుగోలు చేస్తున్నారు. గుంటూరు, పరిసర ప్రాంతాల నుంచి రాజధాని అమరావతి కి రాకపోకలు పెరిగాయి. రాజధాని మార్గంలో రోడ్డుపక్కన ఎర్రని గులాబీలు ఆకర్షణీయంగా కనిపిస్తుండడంతో గులాబీల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. పెదపరిమికి చెందిన గోపి అనే రైతు రెండు ఎకరాలలో గులాబీ సాగు చేస్తున్నారు. ప్రధాన రహదారి పక్కన వాహనదారులు, చిన్న వ్యాపారులకు అమ్మడంతో పాటు విజయవాడ మార్కెట్‌కు గులాబీ పువ్వులను గోతాలలో తరలించి అమ్మకాలు చేయడం జరుగుతుందని రైతు గోపి చెప్పారు. తాను రెండు ఎకరాలలో గులాబీలను సాగు చేస్తున్నా నన్నారు. గులాబీల సాగుకు ఎకరాకు రూ 2 లక్షల వరకు ఖర్చు అవుతుందని, ఎక్కువ సార్లు ఇంజన్లతో నీరు పెట్టాల్సిరావడం, నల్లమచ్చ, ఎండు మచ్చ తదితర తెగుళ్ల సోకకుండా మందులు వాడాలని గోపి చెప్పారు. చేలో కలుపు నివారణకు ఖర్చు చేయాల్చి ఉంటుందని, ఏడాది పొడవునా గులాబీల సాగుకు అవకాశం ఉన్నప్పటికీ వాతావ రణం అనుకూలించాలన్నాడు. భార్యాభర్తలం ఉదయం 10 గంటలకు చేలోకి వస్తే తిరిగి ఇంటికి వెళ్లే సరికి పొద్దు పోతు oదని, గులాబీల సాగు సులువేమీ కాదని గోపి అన్నారు. గులాబీలతో పాటు బంతిపూలు సాగు చేస్తున్నా నని, కుటుంబ జీవనానికి అవసరమైన ఆదాయం సమ కూరుతోందని సంతృప్తి వ్యక్తం చేశారు. గులాబీలు కిలో రూ 80 నుంచి 90 లకు అమ్ముతామని, ఏడాది పొడవునా పంట దిగుబడి వస్తుందని, వాతావరణం అనుకూలిస్తే ఎకరాకు ఏడాదికి రూ లక్ష వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని అన్నారు. పెదపరిమితో పాటు కృష్ణానదికి సమీపంలోనూ గులాబీలు సాగు చేస్తున్నారు.

అలంకారప్రాయంగా సంపద సృష్టి కేంద్రాలు

నిరుపయోగంగా ఉన్న కేంద్రం

వర్మీ కంపోస్టు తయారు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గన్నవరం : మండలంలో పలు పంచాయతీల్లో ఏర్పాటు అయిన చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలు మూలనపడ్డాయి. గ్రామాల్లో చెత్తను సేకరించి తడి, పొడి చెత్తను వేరు చేసి వాటి నుంచి సేంద్రియ ఎరువులను తయారు చేసి విక్రయించడం ద్వారా సంపదను సృష్టించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కేంద్రాలు అలంకారప్రాయంగా ఉన్నాయి. మండలంలో 21 గ్రామ పంచాయతీలున్నాయి. వాటిలో పది గ్రామాల్లో మాత్రమే చెత్త సంపద కేంద్రాలున్నాయి. వాటిలో చెత్తను సేకరించి వర్మీ కంపోస్టు ఎరువులను తయారు చేయడానికి అవసరమైన పిట్స్ నిర్మాణం లేదు. చెత్త సంపద కేంద్రాలను సమర్థవంతంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని అవసరమైన గ్రామాల్లో 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేయాలని కేంద్ర ప్రభుత్వం సూచించినా ఇంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. గ్రామాల్లో గత ప్రభుత్వ హయాంలో చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన వాహనాలు ఇంటింటా తిరిగి చెత్త సేకరిస్తున్నప్పటికీ ఎరువుల తయారీ మాత్రం జరగడంలేదు. గన్నవరం, కేసరపల్లి గ్రామాల్లో మాత్రమే వర్మీ కంపోస్టు ఎరువులు తయారీ చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. సంపద సృష్టించే కేంద్రాల్లో కనీసం సేకరించిన చెత్త కూడా లేదు. అలాంటప్పుడు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి సంపదను ఎలా సృష్టిస్తామని పంచాయతీ కార్యదర్శులు అంటున్నారు. బుద్ధవరం, చిన అవుటపల్లి, సూరంపల్లి గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలు ఏర్పాటు చేయడానికి అవసరమైన స్థలాలు లేక అసలు కేంద్రాలనే నెలకొల్పలేదు. మిగిలిన పది గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలున్నా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అవి అలంకారప్రాయంగా పడి ఉన్నాయి. చెత్త సం పద కేంద్రాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి పది లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నా, ఆశించిన ఫలితాలు మాత్రం కనిపించడం లేదు. చెత్త సేకరించి ఎరువులు తయారు చేయడానికి ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒక క్లాప్ మిత్రను నియమించారు. మండలంలో సుమారు 120 మంది క్లాప్ మిత్రలు పని చేస్తున్నారు. కాగా వారు కేవలం గ్రామ పంచాయతీల్లో డ్రెయినేజీ కాల్వలు తీయడం లాంటి పనులు చేస్తున్నారు.

ఎక్కడ చూసినా చెత్త కుప్పలే

మైనర్ గ్రామపంచాయతీల్లో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోతుంది. చెత్తను సేకరించడంలో పంచాయతీ విఫలమైంది. రోడ్లపైన ఎక్కడ చూసినా చెత్త కుప్పలు దర్శన మిస్తున్నాయి. మండలంలో చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలు పని చేయడం ఇటీవల మందగించాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వారం నుంచి చురుగ్గా పని చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని గన్నవరం పంచాయతీ అధికారి తెలిపారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మండల, గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులకు, ఉద్యోగులకు సుస్థిర లక్ష్యాల అభివృద్ధి సాధన దిశగా శిక్షణ తరగతులు నిర్వహించినా అవి మొక్కుబడిగా జరిగాయి. ప్రభుత్వం ఆశించిన మేరకు ప్రజాప్రతినిధులు శిక్షణకు హాజరుకాలేదు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న గ్రాంటుల నుంచి స్వచ్ఛ భారత్ వినియోగించాలని... వర్మీ కంపోస్టు ఎరువు తయారీకి తప్పనిసరిగా నిధులను కేటాయిచాలని చెప్పినా ఇంత వరకు ఒక్క పంచాయతీ కూడా తీర్మానం చేసిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా ఎవరు మీ కంపోస్ట్ కేంద్రాలను ఉపయోగించుకొని సంపద సృష్టించాలని ప్రజలు కోరుతున్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వొద్దు

సిఐటియు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని వర్తింప చేయటాన్ని సిఐటియు స్వాగతిస్తోందని, భోజన పథకాన్ని అక్షయ పాత్రకు ఇవ్వటాన్ని వ్యతిరేకిస్తున్నట్లు సిఐటియు పశ్చిమ సిటీ కార్యదర్శి ఇ.వి.నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వన్‌టౌన్ కొత్తపేట, ఎం.హెచ్.శ్రామిక భవన్‌లో బుధవారం సిఐటియు విజయవాడ పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇ.వి.నారాయణ పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం జూనియర్ కళాశాలలకు కూడా వర్తింప చేయటం పట్ల రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిన్నామని తెలిపారు. దీనికి సంబంధించి ఈ నెల 21న మెమో కూడా జారీచేయటం అభినందించదగ్గ విషయమన్నారు. పాత పద్ధతిలోనే భోజన పథకాన్ని డ్వాక్రా ఏజెన్సీలకు అప్పచెప్పలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కూడా రాష్ట్రంలో ఐదు చోట్ల ఈ సంస్థకు అప్పజెప్పిందని, వీరి భోజనం చల్లారిపోయి, చద్దిగా. నాసిరకంగా. రుచి లేకుండా పోయి, తినటానికి పనికి రాకుండా విద్యార్థులు బయట పారేసి, పస్తులు వుండే పరిస్థితులు ఉన్నట్లు చెప్పారు. గుడ్లు పెట్టరని, ప్రభుత్వ మెనూను పూర్తిగా అమలు చేయరని అన్నారు. ఈ చర్యతో విద్యార్థుల డ్రాప్ ఔట్స్‌ను తగ్గించి పోషకాహారాన్ని అందించే లక్ష్యం నీరుకారుతుందన్నారు. నెమ్మదిగా ఈ పథకాన్ని ప్రైవేట్ పరం చేసేందుకు ముందడుగు వేసినట్టుగా ఉందన్నారు. డ్వాక్రా ఏజెన్సీలకు వారానికి ఐదు గుడ్లుతో కలిపి, ఒక భోజనానికి ఇచ్చే రూ.8.75 లకు బదులుగా గుడ్లు లేకుండానే అక్షయ పాత్రకు ఒక భోజనానికి రూ.10 చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకోవడం అన్యాయమన్నారు.. ఇప్పటివరకు ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో డ్వాక్రా ఏజెన్సీలు ఈ వంట పని చేస్తూ ఉపాధిని పొందుతున్నారన్నారు. నాణ్యమైన, పోషక ఆహారాన్ని వేడిగా విద్యార్థులకు వడ్డిస్తున్నారు. నెలల తరబడి ప్రభుత్వం బిల్లులు ఇవ్వకపోయినా, ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం చాలకపోయినా, ప్రభుత్వం చెప్పిన మెనూ ప్రకారం సక్రమంగా విద్యార్థులకు భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నగర నాయకులు వెంకట్రావు (చౌదరి), ఎస్. సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డును పరిశీలిస్తున్న సిపి, తదితరులు

పశ్చిమ బైపాస్‌ను పరిశీలించిన సిపి

ప్రజాశక్తి - భవానీపురం : గొల్లపూడి నుండి చిన్న అవుటపల్లి వరకు నిర్మాణంలో ఉన్న పశ్చిమ బైపాస్ రోడ్డును ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు బుధవారం పరిశీలించారు. భవానీ దీక్ష విరమణ సందర్భంగా విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగింది. ఈ నేపథ్యంలో గొల్లపూడి మైలురాయి సెంటర్ వద్ద నుండి ఇన్నర్‌రింగ్ రోడ్డు మీదగా ట్రాఫిక్‌ను మళ్ళించారు. ఈ క్రమంలో రామవరప్పాడు రింగ్ సెంటర్ ప్రాంతంలో విపరీతంగా రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో విజయవాడలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు తాత్కాలికంగా వాహనాలను విజయవాడలోనికి రాకుండా గొల్లపూడి నుండి పశ్చిమ బైపాస్ మీదుగా మళ్లించారు. పశ్చిమ బైపాస్ రోడ్డు ఇంకా మరమ్మతుల్లో ఉన్న నేపథ్యంలో వాహనదారులు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలని తగిన సూచనలతో ఉన్న బోర్డులను ఏర్పాటు చేసి వాహనాదరులను మళ్లించారు. రానున్న నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల నేపథ్యంలో నగరంలో మరింత వాహన రద్దీ పెరిగే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్‌ను తగ్గించడానికి పశ్చిమ బైపాస్‌ను ఉపయోగించాలని ఆలోచనతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖరబాబు, ట్రాఫిక్ ఏడి.సి.పి ఎ.వి.ఎల్. ప్రసన్న కుమార్, ట్రైనీ ఐపిఎస్ వి.మనీషా, గన్నవరం ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్, మేఘా కన్స్ట్రక్షన్ లైజన్ ఆఫీసర్ మురళీతో కలిసి చిన్న అవుటపల్లి నుండి గొల్లపూడి వరకు గల పశ్చిమ బైపాస్ రోడ్డును పరిశీలించారు. పెండింగ్ ఉన్న పశ్చిమ బైపాస్ పనుల గురించి విచారించి పోలీస్ తరుపున ఏమైనా చేయాల్సిన సహాయం అందిస్తామని సిపి తెలిపారు. ఈ బైపాస్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

భవానీలకు పండ్లు పంపిణీచేస్తున్న అసోసియేషన్ నాయకులు

భవానీలకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - భవానీపురం : భవానీదీక్షల విరమణ సందర్భంగా ఇంద్రకీలాద్రి గిరిప్రదక్షిణ చేస్తున్న భవానీలకు, భవానీ యాత్రికులకు బుధవారం విద్యాధరపురంలోని కబేళారోడ్డులోని మిథిలానగర్ వద్ద మిథిలానగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పరిమి మల్లేశ్వరరావు, కార్యదర్శి ముక్కా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొన్నేళ్ల నుంచి తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో భవానీ దీక్షాదారులకు పండ్లు, పాలు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఏపీ, తెలంగాణా తదితర రాష్ట్రాలనుంచి లక్షల సంఖ్యలో భవానీ దీక్షాధారులు వచ్చి గిరిప్రదక్షిణ చేయడం, వారికి తమ మిథిలానగర్ నివాసితుల పరంగా ఉడతాభక్తిగా పండ్లు, పాలు, బిస్కెట్లు వంటివి పంపిణీచేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, మిథిలా నగర్ వాసులు భవానీలకు పండ్ల పంపిణీ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

వినియోగదారులకు స్వీట్లు పంచుతున్న దృశ్యం

ఇండియన్ ఆయిల్ బంకులో సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బందరు రోడ్డులోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి పైలెట్ సర్వీస్ స్టేషన్ పెట్రోలు బంకులో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జిల్లా సేల్స్ ఆఫీసర్ కె.వరప్రసాద్ పాల్గొన్ని కేక్ కట్ చేశారు. సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వినియోగదారులకు స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పైలెట్ సర్వీస్ స్టేషన్ డీలర్లు ఎం.వి.వి.సత్యనారాయణ, నందకిషోర్ పాల్గొన్నారు. మేనేజర్ కె.వెంకటప్పయ్య మాట్లాడుతూ అన్ని పండుగలకు తమ బంకులో ప్రాధాన్యత ఇస్తూ వినియోగదారులకు చేరువగా ఉంటామన్నారు.

పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థలో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కళాశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్ మాట్లాడుతూ క్రిస్మస్ అనేది ప్రజలందరూ శాంతియుతంగా సామరస్యంగా కలిసి మెలసి జీవించాలని మహోన్నత సందేశాన్ని అందించే పండుగగా, వేడుకగా చూడాలని తెలిపారు. కళాశాల డైరెక్టర్ వేమూరి బాబురావు మాట్లాడుతూ భారతదేశ ప్రత్యేక లక్షణమైన భిన్నత్వంలో ఏకత్వాన్ని కళాశాలలో విద్యార్థులందరికీ తెలియజేసే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం కళాశాల గొప్పతనం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు జీసస్ జననం గురించి ఆయన త్యాగం గురించి పాటల రూపంలో నాటకాల రూపంలో అత్యంత సుందరంగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని గుడ్ హ్యాబిట్స్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ రోహిణి కుసుమ, విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కవిత ,లెక్చరర్లు భవ్య, శేషారత్నం పర్యవేక్షించారు .నబి, మేఘన, చరణ్ ,జాహ్నవి అనురాధ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కళాశాలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల దృశ్యం

28, 29 తేదీల్లో ప్రపంచ తెలుగు రచయితల మహాసభ

అవనిగడ్డ ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్ వెల్లడి

ప్రజాశక్తి-అవనిగడ్డ : తెలుగు భాషకు వెలుగులు అద్దడమే లక్ష్యంగా ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభలను నిర్వహించ తలపెట్టినట్టు మాజీ ఉపసభాపతి, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. విజయవాడలోని కాకరపర్తి భావన్నారాయణ (కేబీఎన్) కళాశాల కేంద్రంగా ఈ నెల 28, 29 తేదీల్లో ఆరో మహాసభలను నిర్వహించనున్నట్టు వెల్లడించారు. యువతకు ఈ సభల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణ కూడా చాలా కీలకమనే అంశాన్ని సభల ద్వారా ముందుకు తీసుకెళ్తామన్నారు. రెండు రోజులు జరిగే మహాసభల సభా ప్రాంగణానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు, కార్యక్రమాలు జరిగే ప్రధాన వేదికకు 'ఈనాడు' సంస్థల అధినేత దివంగత రామోజీరావు పేరు పెడుతున్నట్లు బుద్ధప్రసాద్ తెలిపారు, తెలుగు రాష్ట్రం, భాష కోసం జీవితాంతం కషి చేసిన ఈ ఇద్దరు మహనీయులను స్మరించుకునేందుకు ఇదో గొప్ప అవకాశమన్నారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కష్ణా జిల్లా రచయితల సంఘం, కె.బి.ఎన్. కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరో మహాసభలను ఈనెల 28న సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ ప్రారంభిస్తారని బుద్ధప్రసాద్ తెలిపారు. ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉపసభాపతి కనుమూరు రఘురామ కష్ణరాజు, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే సుజనా చౌదరి, మార్గదర్శి మేనేజింగ్ డైరెక్టర్ శైలజా కిరణ్ తదితర ప్రముఖులు ప్రారంభోత్సవానికి హాజరవుతున్నట్లు వెల్లడించారు. తెలుగు భాష, సాహిత్యాలను ఆధునీకరించే లక్ష్యంతో ఈ మహాసభలు నిర్వహించనున్నామన్నారు. ఈ సందర్భంగా 'మార్పు' పేరుతో 500 పుటల ప్రత్యేక ప్రచురణను వెలువరించనున్నట్లు చెప్పారు. మహాసభల్లో భాగంగా రామోజీరావు ప్రధాన వేదికతో పాటు మరో రెండు వేదికలపై తెలుగు వెలుగుల సభలు, శాస్త్ర సాంకేతిక సదస్సు పత్రికా సంపాదకులు- సీనియర్ పాత్రికేయుల సదస్సు, ప్రసార రంగాల సదస్సు మహిళా సదస్సు, సాంస్కృతిక రంగ సదస్సు, రాజకీయ ప్రతినిధుల సదస్సు, సాహితీ సంస్థలు, ఇతర రాష్ట్రాల ప్రతినిధుల సదస్సు, యువ కవులతో సమ్మే ళనం, శత జయంతి కార్యక్రమాలు జరుగుతాయని బుద్ధప్రసాద్ ప్రకటించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లో స్థిరపడిన రచయితలు, కవులు, మాత భాషాభిమానులు పెద్దఎత్తున మహాసభల్లో పాల్గొంటారన్నారు. ఇప్పటి వరకు 1200 మంది ప్రతినిధులు, 300 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారని, 100 మందికి పైగా అతిథులు పాల్గొంటున్నారని వెల్లడించారు. ప్రపంచ తెలుగు రచయితల మహాసభల అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి.పూర్ణచందు, ఎస్ కేపీవీవీ హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలన అధికారి (ఏవో) డాక్టర్ వంగల నారాయణరావు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో
ఎపి క్రీడాకారుల ప్రతిభ
శాప్ ఛైర్మన్ రవినాయుడు అభినందనలు

ప్రజాశక్తి-విజయవాడ : ఈ నెల 20 నుంచి 24వ తేదీ వరకూ జమ్మూలో జరిగిన 37వ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. సబ్-జూనియర్స్ విభాగంలో ద్వితీయ, తతీయ స్థానాలను ఆంధ్రప్రదేశ్ కైవసం చేసుకుంది. రెండవ స్థానంలో బాలికల జట్టు, మూడవ స్థానంలో బాలుర జట్టు విజయం సాధించడం పట్ల శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు గారు అభినందనలు తెలియజేశారు. జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర ఖ్యాతిని పెంచడం సంతోషదాయకమని హర్షించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి, శాప్ నుంచి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

పోతిన చిన్నానగర్‌గా నామకరణం హర్షణీయం

ప్రజాశక్తి-భవానీపురం: గొల్లపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ బ్రిడ్జికి దిగువన పడమర నుండి సాయి అమరావతి హైట్స్ అపార్ట్‌మెంట్ వరకు ఉన్న ప్రాంతానికి నగరాల కులస్తులకు తలమానికమైన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పోతిన చిన్నా నగర్‌గా నామకరణం చేయడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ నగరాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాయన బాబూజీ (బాబ్జీ) అన్నారు. బుధవారం విజయవాడ కొత్తపేట రామాలయం ఎదురుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ నగరాల సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధ్యక్షులు బాయన బాబూజీ (బాబ్జి) మాట్లాడుతూ పోతిన చిన్నా నగర్‌గా నామకరణం చేసిన మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో అధ్యక్షులు జనరల్ సెక్రటరీ పోతిన వేంకటేశ్వరస్వామి, కోశాధికారి రాజగిరి సోమేశ్వరరావు, పిళ్లా మోహనరావు, రాంపిళ్ల వరప్రసాద్, ముదిలి మోహనరావు, రాంపిళ్ల గుర్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్‌లో గణనీయమైన వృద్ధి
సంస్థ జాయింట్ డైరెక్టర్ కె.శ్రీనివాస్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: శ్రీరామ్ గ్రూప్‌లో ప్రతిష్టాత్మక కంపెనీగా ఉన్న శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గత ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన వద్ధిని నమోదు చేసినట్లు సంస్థ జాయింట్ డైరెక్టర్ కె.శ్రీనివాస్ తెలిపారు. నగరంలోని శ్రీరామ్ ఫైనాన్స్ కార్యాలయంలో ఆయన బుదవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీరామ్ ఫైనాన్స్‌కు చెందిన అన్ని ఎంఎస్ఎమ్ఈల నిర్వహణ ఆస్తుల విలువ రూ.4,907.89 కోట్లుగా ఉండగా, తెలంగాణాలో ఆ విలువ రు.4,666.20 కోట్లుగా ఉందని తెలిపారు. 3,149 బ్రాంచీలతో విస్తారమైన నెట్‌వర్క్‌ను నిర్వహించడం ద్వారా విభిన్న ప్రాంతాల్లోని వినియోగదారులకు శ్రీరామ్ ఫైనాన్స్ సేవలు అందిస్తోందన్నారు.. ఇందులో 423 బ్రాంచీలు పట్టణ ప్రాంతాల్లో ఉండగా, 1,043 బ్రాంచీలు పాక్షిక అర్బన్ ప్రాంతాల్లో, 1,683 బ్రాంచీలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని తెలిపారు.. గ్రామీణ ప్రజలకు సేవలందించడంతో పాటు ఆర్థిక సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా చూడడం, తక్కువ సేవలు మాత్రమే కలిగిన ప్రాంతాల్లో ఆర్థిక చేయూత ప్రోత్సహించడంలో భాగంగా, తమ బ్రాంచీల్లో ఎక్కువ భాగం గ్రామీణ భారతదేశంలో ఉండేందుకు శ్రీరామ్ ఫైనాన్స్ కషి చేస్తోందని శ్రీనివాస్ తెలిపారు.

తల్లిదండ్రులకు చిన్నారుల అప్పగింత
భవానీ దీక్షా విరమణల్లో ఫలితాలిచ్చిన క్యూఆర్ కోడ్ చైల్డ్ ట్యాగ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఈ ఏడాది భవానీ దీక్షా విరమణల్లో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ చొరవతో ఈసారి ప్రవేశపెట్టిన చైల్డ్ మానిటరింగ్ సిస్టమ్ (సీఎంఎస్) క్యూఆర్ కోడ్ చైల్డ్ ట్యాగ్ అద్భుత ఫలితాలిచ్చింది. అయిదు రోజుల్లో తప్పిపోయిన మొత్తం పదిమంది చిన్నారులను ఈ సాంకేతికత సహాయంతో తల్లిదండ్రులు చెంతకు పోలీసులు సురక్షితంగా చేర్చారు. భవానీ దీక్షా విరమణల సందర్భంగా దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించేందుకు వచ్చే అయిదేళ్లలోపు పిల్లల చేతికి క్యూఆర్ కోడ్ ట్యాగ్‌లను జిల్లా యంత్రాంగం వేస్తోంది. ఐసీడీఎస్ విభాగం నుంచి దాదాపు 60 బందాలు రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, సిటీ ఎంట్రీ పాయింట్లు, క్యూలైన్లతో సహా వివిధ ప్రదేశాలలో చిన్నారులకు క్యూఆర్ కోడ్ రెస్ట్ బ్యాండ్‌ను ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యాయి. బ్యాండ్‌ను చేతికి కట్టే సమయంలో మొబైల్ నంబర్‌తో సహా పిల్లలు, తల్లిదండ్రుల వివరాలను క్యూఆర్ కోడ్‌లో నిక్షిప్తం చేసి సర్వర్‌లో సేవ్ చేయడం జరుగుతోంది. ఒకవేళ పిల్లలు తప్పిపోయినట్లయితే, ఆ పిల్లలను గమనించిన వారెవరైనా ట్యాగ్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే పిల్లల పేరు, తల్లిదండ్రుల పేరు, తల్లిదండ్రుల ఫోన్ నంబర్, తల్లిదండ్రులకు ఫోన్ చేయడానికి లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించడానికి ఆప్షన్లు కనిపిస్తాయి. దీంతో చాలా తేలిగ్గా తల్లిదండ్రులకు కాల్ చేసి పిల్లలను అప్పగించొచ్చు. ఈసారి కార్యక్రమంలో దాదాపు 12 వేల మంది పిల్లలను ట్యాగ్ చేశారు. పది మంది పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు విధి నిర్వహణలో ఉన్న పోలీసులు అప్పగించినట్లు బుధవారం కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

ప్రజాశక్తి-తిరువూరు

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి పాడి గేదె మత్యువాత పడిన సంఘటన తిరువూరు మం డలం చౌటపల్లి శివారు టేకులపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దొంగల పోతురాజుకు చెందిన గేదె పొలంలో మేత మేస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్ స్థంభానికి ఉన్న జంపర్ తీగను తాకింది. దీంతో విద్యుదాఘాతాకానికి రూ.90 వేల విలువైన గేదె అక్కడికక్కడే మరణించింది. స్తంభానికి 11కెవి విద్యుత్ తీగ జంపర్ తీగకు ఆనుకొని ఉండటంతో ఈ ప్రమాదం సంభవించిందని రైతులు పేర్కొన్నారు. విద్యుత్ అధికారులు పొలాల్లోని స్తంభాలపై పర్యవేక్షణ లేకపోవటంతో మూగ జీవాలు మృత్యవాత పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సాంస్కృతిక కళా వేదిక నిర్మాణానికి భూరి విరాళం

ప్రజాశక్తి-విజయవాడ: కృష్ణలంక 21వ డివిజన్ నివాసి నడికట్టు వెంకటసుబ్బమ్మ స్థానిక రాణిగారితోటలోని సుందరయ్య గ్రంథాలయం విస్తరణలో భాగంగా సాంస్కృతిక కళా వేదిక నిర్మాణానికి కావాల్సిన నిధులు మొత్తాన్ని సమకూర్చే దానిలో భాగంగా తొలి విడతగా కొంత డబ్బును సిపిఎం నేతలకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిగురుపాటి బాబురావు మాట్లాడుతూ సాంస్కృతిక కళావేదిక నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూర్చడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వెంకటసుబ్బమ్మ దాతృత్వం అభినందనీయమని అన్నారు. దేశ వ్యాప్తంగా నిర్మించుకున్న తమ పార్టీ ఆఫీసులు వివిధ తరగతుల ప్రజలు, కార్మికులు, కష్టజీవులు స్వచ్ఛందంగా వివిధ రూపాల్లో ఇచ్చిన విరాళాలు, సహాయ సహకారాల ద్వారానే నిర్మించుకోవడం జరిగిందన్నారు. ప్రజల డబ్బుతో నిర్మించుకున్న ఆఫీసులు, సాంస్కృతిక కళావేదికలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ప్రయోజనం కోసం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటువంటివి ప్రజా సాంసతిక వేదికలుగా విరాజిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఉచిత వైద్యం అందించడానికి, ట్యూషన్ కేంద్రాలుగా, కోచింగ్ సెంటర్లు, మహిళలకు కుట్టు మిషన్ కేంద్రాలుగా ఇలా అనేక ప్రజోపయోగ కార్యక్రమాల కేంద్రాలుగా ఉన్నాయన్నారు. సాంస్కృతిక కళా వేదిక నిర్మాణానికి నిధులు ఇస్తామని వెంకట సుబ్బమ్మ ప్రకటించి, తొలి విడతగా కొంత డబ్బు కూడా అందజేయడం అభినందనీయం, సంతోషకరమన్నారు. కళా వేదిక నిర్మాణం పూర్తి అయిన తరువాత నడికట్టు వెంకటరెడ్డి, వారి పిల్లల పేరు మీదుగా మెమోరియల్ హాల్ పేరు పెట్టడానికి పార్టీ అనుమతిస్తున్నామని అన్నారు. రాష్ట్ర కమిటి సభ్యులు దోనెపూడి కాశీనాథ్ మాట్లాడుతూ వెంకటసుబ్బమ్మ వారి కుటుంబ నేపథ్యం మొదటి నుండి కమ్యూనిస్టు భావాలతో వున్నారన్నారు. కృష్ణలంక 21వ డివిజన్‌లోని తమ ఇంటి ప్రక్కనే వెంకటసుబ్బమ్మ వారు వుండేవారని, వారి కుటుంబం గురించి తెలుసునని అన్నారు. వెంకటసుబ్బమ్మ దాతృత్వంతో ,వారు నిర్మించాలనుకుంటున్న కళావేదిక ద్వారా నిర్వహించే పలు సేవా కార్యక్రమాలు రాణిగారి తోట ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. విరాళం ఇస్తున్న వెంకట సుబ్బమ్మ, వారి బంధువు గుంటక పూర్ణా రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు సిటీ కమిటీ కార్యదర్శి పి.కృష్ణ, సీనియర్ నాయకులు యన్.హరినారాయణ, నగర కమిటీ సభ్యులు టి చంద్రశేఖర్, వై కృష్ణ, ఎ. కోటిరెడ్డి, మోహన్‌రావు, ఈశ్వరరెడ్డి, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

బాబురావుకు నగదును అందజేస్తున్న వెంకటసుబ్బమ్మ

వాజ్‌పేయికి ఎంపి నివాళి

ప్రజాశక్తి-విజయవాడ

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి సందర్భంగా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ నివాళులర్పించారు. సంవిధాన్ సదన్ (పాత పార్లమెంట్ హౌస్) సెంట్రల్ హాల్‌లో వాజ్‌పేయి చిత్రపటానికి ఎంపి కేశినేని నివాలర్పించారు. దేశ రాజకీయాల్లో వాజపేయి చెరిగిపోని ముద్ర వేశారని కేశినేని శివనాథ్ కొనియాడారు. ఎంతటి సంక్లిష్టమైన విషయాన్నయినా సరళ భాషలో సామాన్యులను సైతం ఆకట్టుకోగల అసాధారణ వక్త వాజ్ పేయి అన్నారు. పదవుల కోసం తాపత్రయ పడకుండా నైతికతకు కట్టుబడి పదువులనే త్యాగం చేశారని అన్నారు. నేటి తరం రాజకీయ నాయకులకు ఆయన జీవితాచరణ ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకమన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.